వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 26, అక్టోబర్, 2022 16 పేజీలు

## గ్రహణంతో రామప్ప గుడి మూసివేత



16లో..

## వివాదాలకు కేరాఫ్ ఓరుగల్లు లీడర్స్

నాడు హుజురాబాద్... నేడు మునుగోడు..




2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
తెలంగాణ రాష్ట్రంలో ఏడాది పొడగునా జరుగుతున్న ఉపపోరు ఎన్నికల ప్రచారంలో ఓరుగల్లు నేతలే కీలక భూమిక పోషిస్తున్న విషయం విధితమే చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం, చేతవ్వం కలిగిన పోరుగల్లు అయిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రధాన పార్టీల నేతలందరు ఎక్కడ ఉప ఎన్నిక జరిగినా అక్కడే తిష్ట వేస్తున్న ప్రధాన పార్టీల నేతలు తమదైన శైలిలో ప్రచారాల వైపు దుసుకుపోతున్నప్పటికీ వివాదాలకు సైతం మన ఓరుగల్లు జిల్లా నేతలు కేరాఫ్‌గా నిలుస్తున్నారన్నా విమర్శలు సైతం వెల్లువెత్తుతున్నాయి.



చేనేత మగ్గంపై కాళ్లు వేసి కూర్చోని ప్రచారం

## దేదీప్యమానంగా దివ్వెల పండుగ

దీపావళి సంబురాలు అంబరాన్ని అంటాయి. కుల మతాలకు అతీతతంగా చిన్నా, పెద్దా, ఆడ మగ అనే తేడా లేకుండా అందరు కలిసి దీపావళి పండుగను సోమవారం ఘనంగా, ఆనందోత్సహాల మధ్యన జరుపుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు సాయంత్రం లక్ష్మీ పూజలు చేసి బాణసంచా కల్చారు.
పరకాల, ప్రభాతవార్త



2 లో..

దీపకాంతులతో కళకళలాడిన ముంగిళ్లు

మోగిన టపాసుల మోత

వైభవంగా లక్ష్మీపూజ

## ప్రగతి లేని మండల సభ ...?

పల్లెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే

మిషన్‌భగీరథ నీళ్ళు బంద్ అయినట్లేనా?

సమస్యలను పట్టించుకుంటే కదా ... పరిష్కారమయ్యేది

అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల పట్టింపులేని తనం

8లో..



## విద్యార్థులకు చదువుపట్ల ఆసక్తిని పెంపొందించాలి

ఎఫ్ఎల్ఎన్ కొరకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక

సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త:
ప్రాధమిక స్థాయి విద్యార్థులలో మౌళిక, భాష, గణిత అభ్యాసన సామర్ధ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తొలిమెట్టు ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) అమలు కొరకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.

16లో..



# వివాదాలకు కేరాఫ్ ఓరుగల్లు లీడర్స్

(మొదటి పేజీ తరువాయి..)

నాడు జరిగిన హుజురాబాద్ ఉప పోరు ఎన్నికల్లో ఓరుగల్లు జిల్లా ప్రధాన పార్టీలకు చెందిన నేతలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో ముందుండి నడిపిన విషయం విధితమే. కాగా జిల్లాకు చెందిన కొందరు గులాబీ ఎమ్మెల్యేల తీరు నాడు హుజురాబాద్‌లో వివాదస్పంగా మారిన విషయం విధితమే. కాగా నవంబర్ 3న జరుగు మునుగోడు ఉప ఎన్నికల్లో సైతం జిల్లాకు చెందిన ప్రధాన పార్టీల మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలంతా ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. కాగా ఓరుగల్లు తూర్పు నియోజకవర్గానికి చెందిన గులాబి ఎమ్మెల్యే నరేందర్ మునుగోడు ఉప ఎన్నిక ప్రచార సందర్భంగా చేనేత కుటుంబాలలో నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా చేనేత మగ్గంపై కాళ్లు వేసి కూర్చోని ప్రచారం చేస్తుండటం అట్టి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గులాబి ఎమ్మెల్యే నరేందర్ చేనేత కార్మికుల ఆత్మగౌరవాన్ని చేనేత మగ్గంపై కాళ్లు వేసి దెబ్బతిసారన్న ఆగ్రహ జ్వాలలు చేనేత కార్మికుల నుండే కాకుండా పద్మశాలీల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తాజా సంఘటన వార్త సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టడంతో ఓరుగల్లులోని పద్మశాలీలు, చేనేత కార్మికులు, ఎమ్మెల్యే నరేందర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసే యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. కాగా పోలీసుల తీరును నిరసిస్తూ పద్మశాలీలు ఓరుగల్లులో నిరసన ర్యాలీలు ధర్నాలు నిర్వహించారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఉప పోరు జరిగినా గులాబి ఎమ్మెల్యేలు వివాదాలకు కేరఫ్‌గా మారుతున్నారన్న విమర్శలు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరందుకున్నాయి. ప్రధాన పార్టీలైన అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ పక్షాన ఓరుగల్లు నుండి రాష్ట్ర పంచయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మరో మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ నేతృత్వంలో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి తృతీయ శ్రేణి నాయకులతో పాటు ప్రజాప్రతినిధులందరు గులాభి అభ్యర్థి గెలుపుకోసం ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. కాగా కాంగెస్ పార్టీ పక్షాన ఏకైక ములుగు ఎమ్మెల్యే సీతక్క, హన్మకొండ వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, తదితరులు ఓరుగల్లు జిల్లా పార్టీ శ్రేణులతో మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి స్రవంతి గెలుపుకోసం ప్రచారం నిర్వహిస్తుండగా ములుగు ఎమ్మెల్యే సీతక్క తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి కేంద్ర బిందువుగా నిలుస్తున్నారు. మరో ప్రధాన పార్టీ బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో పాటు వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజి ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో ఓరుగల్లు బిజెపి శ్రేణులు సైతం బిజెపి పార్టీ అభ్యర్థి కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం ఓరుగల్లు కమలదలం కదనోత్సవంతో ప్రచారాన్ని కొనసాగిస్తుంది. కాగా మునుగోడు ప్రచారంలో మునిగేది ఎవరో తేలేదెవరో మునుగోడు ప్రజలు ఏ పార్టీకి పట్టడం కడుతారో వేచి చూడాల్సిందే.



# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# దేదివ్యమానంగా దివ్వెల పండుగ

(మొదటి పేజీ తరువాయి..)



దీపావళి పర్వదినం సందర్భంగా పరకాల పట్టణంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలు టపాసులు కాల్చుతూ ఆనందోత్సవాలో పండుగను జరుపుకున్నారు. అన్ని వ్యాపార వర్గాల వారు తమ తమ దుకాణాలను, ఇండ్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. దీపావళి సందర్భంగా సోమవారం రాత్రి టపాసుల కాంతులతో ఆకాశం మిరిమిట్లు గొలిపే విధంగా వెలుగులు విరజిమ్మాయి. వ్యాపార వర్గాల వారు తమ తమ వ్యాపార సముదాయాలను పూలతో అలంకరించి సాయంత్రం లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు.

**ఆకాశాన్నంటిని పూలు, టపాసుల ధరలు....**

దీపావళి పర్వదినం సందర్భంగా పూలు, టపాసుల దరలు ఆకాశాన్నంటాయి. సోమవారం దీపావళి పండుగ కావడంతో అన్ని దుకాణాల్లో సాదారణంగా లక్ష్మీ దేవి పూజ నిర్వహించారు. దూపావళి పర్వదినం రోజు తమ తమ దుకాణాలను ఇంటి గుమ్మాలను పూలతో అలంకరించడం ఆనవాయితీ, సాంప్రదాయం, ఇందుకోసం చాలా మంది వ్యాపారులు, ప్రజలు బంతి పూలను తీసుకుంటారు. లక్ష్మీపూజ సందర్భంగా పూలను తప్పనిసరిగా కొనుగోలు చేస్తారనే ఉద్దేశంతో పూల వ్యాపారులు వాటి ధరలను ఒక్కసారిగా పెంచేశారు. బంతిపూల ధరలు కిలో రూ. వంద నుంచి రూ. 120 వరకు ఉండటంతో దుకాణాదారులు బెంబేలెత్తారు. కేవలం పూలకే వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుండటంతో మిగతా వస్తువుల ధరలు ఇంకా ఎంత పెరిగి ఉంటాయన్న భయం వెన్నాడింది. దీపావళి రోజున కాల్చే టపాసులు, మందుగుండు సామాను ధరలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 30 శాతం నుంచి 35 శాతం వరకు గేట్లు పెరిగిపోవడంతో చాలా చోట్ల టపాసులు దుకాణాల వద్ద రద్దీ విపరీతంగా పెరిగిపోవడం, దానికి తోడు పూల ధరలు, టపాసుల దరలు అమాంతం పెరిగిపోవడంతో సామాన్య కుటుంబాల్లో దీపావళి





వెలుగులు కనిపించలేదు. అన్ని వస్తువుల దరలు బాగా పెరిగిపోవడంతో పండుగను నామమాత్రంగా జరుపుకునే పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణపై పాలకుల కట్టడి లేకపోవడం వల్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మామిడి ఆకులు సైతం సంతలో సరుకుగా మారిపోయాయి. పరకాల మున్సిపాలిటి పరిధిలోని పలు ప్రాంతాల్లో ఒకప్పుడు ఎక్కడ పడితే అక్కడ మామిడి చెట్టు కనిపించేవి అలాంటిది పట్టణీకరణతో ఎక్కడ వెతికినా కూడా మామిడి చెట్లు కనిపించని పరిస్థితి నెలకొంది. పండుగ వేళ ప్రతి గుమ్మానికి మామిడి ఆకులు



తోరణాలుగా చేసి కట్టడం హిందువుల సాంప్రదాయం కావడం స్థానికంగా మామిడి ఆకులు లభించని పరిస్థితి ఉండటంతో కొందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అరటి చెట్లతో పాటు మామిడి ఆకులను సంతలో సరుకుగా మార్చి జనం అవసరాన్ని సొమ్ము చేసుకున్నారు.

# కాంగ్రెస్ పట్టణ ఓబీసీ అధ్యక్షుడిగా బాణాల

పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షుడిగా బాణాల నరసింహాచారీ, మండల అధ్యక్షుడిగా కట్టా సోమయ్యలు నియమితులయ్యారు. టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ తన నివాసంలో వారిద్దరిని శాలువతో సన్మానించారు. పూల బొకేలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధిని కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూకల రంగారావు, కొండం వెంకన్నగౌడ్, బానోత్ బాలు నాయక్, వీరయ్య చౌదరి, బద్ది కిషోర్, సత్యనారాయణ, మురళి, వానపాకుల రాంబాబు, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బండి సత్యనారాయణ, శెట్టిపల్లి వెంకట్‌లు పాల్గొన్నారు.

# యువతరం పార్టీ జిల్లా, మండల కమిటీ ఎన్నిక

పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:



స్థానిక యువతరం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడిగా బుడగం నాగేశ్వరరావు, పాల్వంచ మండల అధ్యక్షుడిగా దాసరి శివరామకృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా తిరుపతమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యువతరం పార్టీ రాష్టం అధ్యక్షుడు పోట్రు ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ... తక్షణహే పాల్వంచ స్థానిక సంస్థల ఎన్నికులు జరిపేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వంగా పవన్‌కుమార్, వాసిరెడ్డి దిలీప్, షేక్ జిలాని, షబ్బీర్, రాజు, చందర్‌లు పాల్గొన్నారు.

# ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

పాల్వంచ, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేసన్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పాల్వంచ మండలంలోని సూరారం గ్రామంలో క్రికెట్ గ్రౌండ్‌లో నర్విహించారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనాదరాజు వెంకటపతిరాజు పోటీలను ప్రారంభించారు. ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని, అందరూ ఐకమత్యంతో ఉండటానికి క్రీడలు ఎంతో అవసరమం అన్నారు. ఈ కార్యక్రమంలో మూడు టీములు మ్యాచ్‌లు ఆడాయి. వాటిలో రాజారావు టీము మొదటి బహుమతి



గెలుచుకుంది. రూ.3 వేలు బహుమతిని కొత్తగూడెం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు మైలవరపు రామకృష్ణ అందించారు. రన్నర్ టీం వందన స్టూడియో రాముకి కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు అడిచర్ల గణేష్‌కి రూ.3 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో పాలాది అప్పారావు, దుర్గా ప్రసాద్, నామా నరేష్, గంగిశెట్టి నరసింహారావు, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులు

## గ్రామాల్లో జోరుగా బెల్ట్ దుకాణాలు

### -పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ఎల్కతుర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో మద్యం షాపులు కిరాణం షాపులాగా వెలిశాయని ప్రజలు అంటున్నారు. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న రెండు మద్యం దుకాణాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని కనీసం టాయిలెట్ శుభ్రత లోపించందని కస్టమర్లు తెలియజేస్తున్నారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ రేటు కంటే రూ. 20లు ఎక్కువ అమ్ముతూ పర్మిట్ రూమ్‌లో కనీస సౌకర్యాలు లేవని. పరిశుభ్రత లోపించిందని దుర్వాసన కంపుతో వెదజల్లుతుందని పర్మిట్ రూంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని అంటున్నారు. ఇవేవి పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు మామూలు మత్తుతో నిద్రమత్తులోకి జారుకుంటున్నారని, సర్వసభ్య సమావేశంలో నాయకులు అధికారులు ఎక్సైజ్ అధికారులను నిలదీసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఒక్కొక్క గ్రామంలో 10నుంచి 15వరకు బెల్ట్ షాపులు వెలిశాయని మండలంలో 150 నుండి 200 వరకు గ్రామాల్లో కిరాణం షాపుల్లాగా వెలిసి విద్యార్థులు రోజు వారి కూలిచేసే వారు మద్యం మత్తులో యువత మునుగుతున్నారని, గ్రామాల్లో కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉందని జిల్లాలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా లేనట్టా? అని గ్రామాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి రెండు వైన్ షాపులను ప్రభుత్వం సాంక్షన్ చేయగా పర్మినెంట్ రూంలో కనీస వసతులు లేవని ప్రభుత్వ నిభందనల ప్రకారం కిలోమీటర్ , రెండు కిలోమీటర్ల దూరంలో వైన్స్ ఉండాలని తెలిపి నప్పటికీ వైన్స్ యజమానులు పట్టించుకోకుండా రోడ్డు పక్కనే యజమానులు ఏర్పాటు చేశారని మద్యం షాపులో కొనుక్కొని రోడ్లపైనే సేవిస్తున్నట్లు వారు తెలిపారు. ఎమ్మార్పి రేట్ కంటే అధికంగా తీసుకొని ప్రజలను కస్టమర్లను ఇబ్బందికి గురిచేస్తున్న క్రమంలో ఇటు ప్రభుత్వం ఎక్సైజ్ అధికారులు పట్టింపు కరువైందని ఈ సందర్భంగా కస్టమర్లు తెలియజేశారు. వైన్స్‌లలో కనీస వసతులు లేనందున యాజమాన్యం సంపాదనకు మరిగి వైన్స్ అధికారులు నిర్లక్ష్యంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌పై తప్పుడు ప్రచారం

### -తిప్పి కొట్టిన చేనేత నారాయణ కుటుంబం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా చౌటుప్పల్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రచారంలో చేనేత మగ్గంపై కాలువేశారని ఇతర పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని తమకు మేలు చేయటానికొచ్చిన ఎమ్మెల్యే పై నిందలేశారంటూ నేతన్న నారాయణ కుటుంబం ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్, బీజేపి తప్పుడు ప్రచారం చేసి తమను కూడా బద్నాం చేశారంటూ నారాయణ కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నిరుపేద నేతన్నలు, కార్మికుల కష్టాలు తెలిసిన ఓ ప్రజాప్రతినిధి పై నిందలు వేయడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, నాయకులు నిజా నిజాలు తెలుసుకొని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని నేతన్న బత్తుల నారాయణ, టీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, ముఖ్య నాయకులు, నేతన్నలు స్థానికులు పాల్గొన్నారు.

## తరలిస్తున్న గుడుంబా పట్టివేత

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త

అక్రమంగా గుడుంబాను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు.



నర్సంపేట ఎక్సైజ్ సిఐ రాజసమ్మయ్య, ఎస్ఐ తోట మహేందర్‌లు మండలంలోని లింగగిరి గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగానే నర్సంపేటకు చెందిన ఆటో డ్రైవర్ మనోహర్ సుధాకర్‌లు సుమారు 70 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు కారకుడైన నెక్కొండ మండలం చెర్లతండా గ్రామానికి చెందిన బోడ శ్రీనుతో పాటు ఆ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడులలో సిబ్బంది సదానందం, లింగేశ్వర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల, సైబర్ క్రైం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ధర్మసాగర్ పోలీసులు

### -రోడ్డు భద్రత, సైబర్ క్రైం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### -పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహణ

### -ఉత్సాహంగా పాల్గొన్న జేఎంజే కళాశాల విద్యార్థులు

ధర్మసాగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మండలంలోని కరుణాపురం జేఎంజే కళాశాల విద్యార్థులకు ధర్మసాగర్ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ క్రైం అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై ఫిలప్ రాజు సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డుప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విద్యార్థులకు అవగాహణ కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ విజయ మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ మోసాలు ఎక్కువవుతున్నాయని, అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసుల సూచనలను తూచ తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలుమరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. అనిత కో ఆర్డినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ధర్మసాగర్ పోలీస్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇంట్లో అగ్ని ప్రమాదం

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలోని బండ్ల తిరుపతమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమా దానికి గురవడంతో ఇల్లు కొంత మేర కాలి పోయింది. ఇంట్లో ఉన్న సామాన్లు కాలిపోయి నష్టపోయారు.గ్రామ సర్పంచ్ ఊర రవిందర్ రవిందర్ రావు ఇల్లును పరిశీలించి వారికి ఆర్థిక సాయం అందించారు.ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు.

# నేరాలు-దారుణాలు

## మునగోడు ప్రచారానికి కాంగ్రెస్ శ్రేణులు

పెద్దవంగర,అక్టోబర్ 25,(ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రం నుండి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మండల కాంగ్రెస్ శ్రేణులు మునుగోడు ప్రచారానికి బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలంటేే విచ్చలవిడిగా డబ్బులు,మధ్యం తగిలేసి ఎదుటి వాళ్లపై భారం వేయడం కాదని,తామే స్వయంగా స్వంత నిధులు సమకూర్చుకొని పార్టీ కోసం,రేవంత్ అన్నకోసం పనిచేస్తామన్నారు.మనుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని భారి మెజార్టీతో గెలిపించేందుకు కాంగ్రెస్ శ్రేణులు తహతహలాడుతున్నారని పెర్కోన్నారు.ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందన్నారు.టిఆర్ఎస్,బిజేపి పార్టీలు ధన ప్రవాహం,కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఓట్లు కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల దగ్గర అడ్డంగా దోచుకున్న డబ్బును తిరిగి ఎన్నికల్లో పంచుతున్నారని అన్నారు.నిజాయితీగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్రంలో,దేశంలో నడుస్తున్న రాక్షసపాలనను ఓటు అనే ఆయుధం ద్వారా రూపుమాపాలని పెర్కోన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుంపల శ్యామ్,ముత్యాల పూర్ణచందర్,పోడిశేట్టి సైదులు,శ్రీనివాస్ గౌడ్, జగ్గానాయక్ ,ఇస్తావత్ రవి నాయక్,సితారాం నాయక్,వెంకన్న నాయక్,శంకర్ నాయక్,శ్రీను ముదిరాజ్,వెంకట్,బాలునాయక్ పాల్గోన్నారు.

## బైక్‌పై నుండి పడి ఒకరు మృతి

మరిపెడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



అదుపు తప్పి బైక్‌పై నుండి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామం సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తండ ధర్మారం గ్రామానికి చెందిన గుగులోతు నాగేశ్వరరావు మరిపెడ బంగ్లాలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని నివాసముంటున్నాడు. సోమవారం రాత్రి తన గ్రామంలోని వ్యవసాయ పనులు ముగించుకొని మరిపెడ బంగ్లాకు బైక్‌పై వస్తున్న క్రమంలో పురుషోత్తమాయగూడెం సమీపంలో పశువులు అడ్డుపడగా వాటిని తప్పించే క్రమంలో బైక్ అదుపుతప్పి క్రింద పడగా నాగేశ్వరరావు (38) తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో మంగళవారం నెలకొంది. గ్రామానికి చెందిన ఏడాకుల మల్లయ్యకు చెందిన పాడిగేదె రోజు మాదిరిగానే గ్రామ సమీపంలో పశుమేతకు వెళ్లిందన్నారు. అదే క్రమంలో సమీపంలోని విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. దీని విలువ రూపాయలు 80వేలు ఉంటుందన్నారు. ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో 11 కేవి విద్యుత్ తీగలు తెగడం మూలంగానే ప్రమాధం జరిగిందన్నారు. ఇందుకు సంబందిత విద్యుత్ అధికారులు బాధ్యత వహించి బాదితుడిని ఆదుకోవాలన్నారు.

# పరకాల వార్త

## వార్త ఎఫెక్ట్...
### - 'ఏకరూపం..రెండవ జత బహుదూరం' కథనానికి స్పందన



**సిరిసిల్ల, ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రెండవ జత పూర్తిస్థాయిలో పంపిణీ జరగలేదు. వార్త దిన పత్రిక పరిశోధనలో మొదటి యూనిఫాం జతలో ఒక షర్టు మాత్రమే ఇచ్చారు, ప్యాంటు ఇవ్వలేదు. అలాగే రెండవ జత ఇంతవరకు అందలేదు. దీంతో ఇట్టి విషయంపై వార్త దినపత్రికలో 'ఏకరూపం..రెండవ జత బహుదూరం..' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా విద్యాధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దర్జీ వద్ద నుండి యూనిఫాం తీసుకువచ్చారు. వాటిని విద్యార్థులకు పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలో పూర్తిస్థాయిలో పంపిణీ చేసి పేద విద్యార్థుల కష్టాలు తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

## ఆలయానికి బల్లల వితరణ

**పరకాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

పరకాల శ్రీ భవానీ కుంకుమేశ్వర దేవాలయానికి 13 స్టేజీ బల్లలను బిఆర్ఎస్ పట్టణ నాయకులు బట్టు రవి బహూకరించారు. మంగళవారం వీటికి సంబందించిన పరికరాలను ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, పూజారి సంపత్‌కుమార్‌శర్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, రేగూరి విజయపాల్‌రెడ్డి, పట్టణ అద్యక్షుడు మడికొండ శ్రీను, కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, అడప రాము, ఏకు రాజు, డైరెక్టర్లు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, నాయకులు ఎండి. జలాలోద్దిన్, బొచ్చు వెంకటేష్, నల్లెలఅనిల్, ఏకుఈశ్వర్, దుప్పటిసుజయ్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు, దీపావళి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో లక్ష్మి పూజలు, దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకుని ఏ ఇంట్లో చూసినా లక్ష్మిదేవి పూజలు చేస్తూ మహిళలు లక్ష్మి దేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. ఈ దీపావళి పండుగ అజ్ఞానపు చీకట్లను తొలగించి మన జీవితాల్లో వెలుగులు నింపాలని ఆ అమ్మవారిని ప్రార్థిస్తూ దీపావళి పండుగ వేడుకలను ప్రతి ఇంట ఘనంగా నిర్వహించుకున్నారు. దీపావళి పండుగ ద్వారా ప్రతి ఇంట్లో లక్ష్మి కటాక్షం కలగాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనావాయితీగా వస్తుంది. గత మూడు సంవత్సరాలు కరోనా మహమ్మారి కారణంగా ప్రజలు సంతోషకరంగా ఏ పండుగ చేసుకోలేదని, ఆ దేవుడి దయ వల్ల ఈ సంవత్సరం అన్ని పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జమ్మికుంట పట్టణ ప్రజలు చాలా ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోవడం జరిగింది. జమ్మికుంట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు, భక్తులు టపాసులు పేల్చి ఆనందోత్సవాల మధ్య దీపావళి పండుగ వేడుకలు జరుపుకున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### టియ్యూడబ్లుజె(ఐజెయూ) నేతలు




**పరకాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పరకాల తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు పరకాల డివిజన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పరకాల డివిజన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైందని ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా పలు సందర్భాల్లో తెలిపారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని, ఇండ్ల స్థలాలు, ఇండ్లు కట్టిస్తామని హామి ఇచ్చారని పేర్కొన్నారు. 8 సంవత్సరాలు కావస్తున్న ఎలాంటి కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలందించడానికి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈజెహెచ్ఎస్ పథకం ద్వారా హెల్త్ కార్డులు జారీ చేశారని అయితే ఆ పథకం ద్వారా వైద్య సేవలు అందలేదని అన్నారు. జర్నలిస్టుల నివాస స్థలాల గురించి అనేక దశాబ్దాలుగా పోరాడుతున్నామని అయినా ప్రభుత్వాల్లో కదలిక లేదని ఇటీవల సుప్రీం కోర్టు కూడా సానుకూల తీర్పును ఇచ్చిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. జర్నరలిస్టుల బందు పథకం జర్నలిస్టులకు అమలు చేయాలని కోరారు. ప్రభుత్వాన్ని ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులు విధి నిర్వాహణలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ ఎలాంటి జీతబత్యాలు లేకుండా పని చేస్తున్నారని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు జీవిత భీమా అమలు చేస్తూ విధి నిర్వాహణలో మరణించిన జర్నలిస్టు కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కొన్ని సంఘాలు ప్రకటణలకే పరిమితం అవుతున్నాయని టీయూడబ్ల్యూజే ఐజెయు నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజెయు జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు, అల్లె రామారావు, ఒదేలు, డివిజన్ నాయకులు చొల్లేటి సునేందర్, అంకేశ్వరపు ఐలయ్య, నేరెళ్ల పరుశురామ్, ఆర్ఎన్ రాములు, నారగాని రమేష్, యాదె రమేష్‌బాబు, రాజేందర్, బండి కుమార్, రగునాథ్, క్రాంతికుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చల్లా జ్యోతి జన్మదిన వేడుకలు

**పరకాల, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

పరకాల, శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చల్లా జ్యోతి ఆయురారోగ్యాలతో సంతోషాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటి చైర్మన్ సోదా అనితరామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు మడికొండ సంతప్‌కుమార్, అడుప రాము, పాలకుర్తి గోపి, ఏకు రాజు, శనిగరపు రజిని నవీన్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎండి జలాలుద్దిన్, పిఎసిఎస్ చైర్మన్లు, వైస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, నల్లెల లింగమూర్తి, చందుపట్ల రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు నక్క చిరంజీవి, పంచగిరి శ్రీనివాస్ చేరపల్లి సునిత శంకర్, నాయకులు బొచ్చు వెంకటేష్, బొచ్చు జితేందర్, మేకల దేవయ్య, దుప్పటి సుజయ్‌రాణా, బండారి రాజు, ఎండి అల్తాఫ్ పాల్గొన్నారు.

## అట్రాసిటి పరిరక్షణ సమితి సిరిసిల్ల కోకన్వీనర్‌గా అరుణ్

**రుద్రంగి, ప్రభాతవార్త**



అట్రాసిటి పరిరక్షణ సమితి సిరిసిల్ల కోకన్వీనర్‌గా గసికంటి అరుణ్ ఎన్నికయ్యారు. నేషనల్ అట్రాసిటీ ప్రివెన్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ మరియు రాష్ట్ర కార్యదర్శులు మార్వాడి సుదర్శన్, బెస్త నరేష్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోకన్వీనర్‌గా రుద్రంగి మండలానికి చెందిన గసికంటి అరుణ్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ త్వరలో రాజన్న సిరిసిల్లలో జాతీయ అట్రాసిటి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండల కమిటీలు గ్రామ కమిటీలు వేస్తామన్నారు. జాతీయ అట్రాసిటీ పరిరక్ష సమితి కోకన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ యాక్టుపై అవగాహన కల్పించడమే కాక, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై భారీ కుట్ర జరుగుతోందని, ఎస్సీ, ఎస్టీలను వేరు చేసి రిజర్వేషన్లను మరియు అట్రాసిటీ యాక్ట్‌ను తొలగించాలని అగ్రవర్ణాలు కుట్ర పన్నుతున్నారన్నారు. అది గమనించని కొందరు ఎస్సీ, ఎస్టీలు తాత్కాలిక ఆనందం కోసం అగ్రవర్ణాలతో చేతులు కలిపి భవిష్యత్తులో మన పిల్లల భవిష్యత్తు మనమే పాడు చేసుకుంటున్నామనే విషయాన్ని గమనించలేకపోతున్నామన్నారు.

## విద్యార్థులకు రాగి జావా పంపిణీ



**చందుర్తి, ప్రభాతవార్త :**

శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు బెంగుళూరు వారి ఆధ్వర్యంలో చందుర్తి మండలం మల్యాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రాగి జావా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ గట్టు లక్ష్మి నారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్పంచ్ లక్ష్మీనారాయణ గ్లాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో సత్యసాయి ట్రస్టు వారు అల్పాహారంగా రాగి జావా అందించడం మంచి కార్యక్రమం అన్నారు. ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు మాట్లాడుతూ చిన్నారులు ఉదయం ఆహారంగా రాగి జావా తీసుకోవడం వల్ల శారీరకంగా క్రమక్రమంగా ఎదుగుదల ఉంటుందని దీంతో వారు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇట్టి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు బెంగూళూర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి బాబు, ఉపాధ్యాయులు గుణుకుల శ్రీనివాస్, బైరి మానస, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్నాలయంలో సహస్ర దీపాలంకరణ

**మల్యాల, ప్రభాత వార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటుగా ఆలయ మండపంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ఓం ఆకారంలో దీపాలంకరణ నిర్వహించారు. ఆలయంలో రంగురంగుల దీపాలను వెలిగించి వేడుకలను ఘనంగా జరిపారు.

# రాహుల్‌గాంధీతో కలిసి చేయి చేయి కలిపి అడుగులో అడుగువేద్దాం




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఈ నెల 29న జర్చర్లలో జరిగే జూడో యాత్రలో పాల్గొనడానికి వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ నుండి కా ంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరళి రావాలని హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో పాల్గొనే వారు, వారికి సంభందించిన రావాణా ఏర్పాట్ల సమాచారానికి వరంగల్ పార్లమెంట్‌లోని అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు, ముఖ్య నాయకులు సంప్రదించాలని అన్నారు. భారత్ జోడో యాత్ర చరిత్రలో నిలుస్తుందని నాయిని రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వరంగల్ ఎంపిగా పోటీ చేసిన అభ్యర్థి దొమ్మాటి సాంబయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ బాద్యులు నమిండ్ల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగారపు అమృతరావు, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ చైర్మన్ బోంపెల్లి దేవేందర్‌రావు, లింగాల జగదీష్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 28న డాక్టర్ బాలగోపాల్ 12వ స్మారక ఉపన్యాసం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 25, ప్రభాతవార్త:**
డాక్టర్ బాలగోపాల్ 12వ స్మారక ఉపన్యాస కార్యక్రమం ఈనెల 28న శుక్రవారం ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమానికి కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అధ్యక్షత వహిస్తారని, ఉస్మానియా విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.శ్రీనివాసులు, నేషనలిజం అండ్ ది క్వశ్చన్ ఆఫ్ రైట్స్ సం తిరిటికల్స్ రెప్లిక్షన్స్ అనే అంశంపై స్మారక ఉపన్యాసం చేస్తారని, విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని, ఈ కార్యక్రమంలో ఆచార్య జి.హరగోపాల్, ఆచార్య విఎస్.ప్రసాద్, ఆచార్యడీఎస్ రెడ్డి తదితరులు హాజరుకానున్నారని తెలిపారు.




## క్వార్టర్ల కౌన్సెలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



రామగుండం రీజియన్‌లో పని చేస్తూ ఇంట వరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్ క ౌన్సె లింగ్‌ను స్థానిక సిఇఆర్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించారు. 593 క్వార్టర్లకు గాను 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సె లింగ్‌కు 51 మంది హాజరయ్యారు. అందులో 34 మంది క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎస్.సాంబయ్య, టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్స నల్, అధికార ప్రతినిధి బి.రాజేంద్ర ప్రసాద్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, సీనియర్ పర్స నల్ అధికారి వేణుగోపాల్ తదితరులున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్ అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త.**
ఇటీవల అనారోగ్యానికి గురై మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న ముత్తారం మండల కేంద్రానికి చెందిన తూటి శ్రీకాంత్‌కు 56వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాలత ముత్తారం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు అల్లం సంపత్, జక్కుల రమేష్,తాడపైన మహేందర్, అశోక్ గౌడ్ అనుమ నరేష్, దేవనూరి రాజయ్య, తాడవేన రాజేష్, తాడవేన రాజయ్య, గుమ్మడిపెద్దులు తదితరులున్నారు.

## 53.31లక్షల విలువ జేసే సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 177 మంది లబ్ధిదారులక సిఎంఆర్‌ఎఫ్ ద్వారా 53,31,000 రూపాయల విలువజేసే చెక్కులు మంజూరు కాగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో మంగళవారం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సి పల్ చైర్ పర స న్‌లు, పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్లు, పట్టణాఅధ్యక్షులు, కౌన్సె లర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, తెరాసా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు స్వీట్స్ పంపిణీ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలోని సింగరేణి కాంట్రాక్టు కార్మికులను తెరాసా నాయకురాలు, పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కలిశారు. ఈ సందర్భంగా వరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా చీకట్లని పారదోలి వెలుగులను నింపే పండుగగా దీపావళిని వెలుగు ఆశిష్, సంతోష్, అజయ్, తాజ్, అనిరుద్, ప్యాయజ్, మధూకర్, సాగర్, నాగరాజు, శ్రీనాథ్, అరవింద్, వాజీద్, నరేంద్ర, మల్లేష్, రవి, పోశం తదితరులున్నారు.

## డాక్టర్ రాధాక్రిష్ణ బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికైన బోయిని గోపిక్రిష్ణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
డాక్టర్ రాధాక్రిష్ణ బెస్ట్ టీచర్ నేషనల్ అవార్డు 2022 సంవత్సరానికి గాను ప్రభుత్వ ఉపాధ్యాయులు బోయిన గోపి క్రిష్ణ ఎంపిక్యారు. ఈ మేరకు అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా




రాధాక్రిష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 13న దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 3వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ అవార్డును గోపిక్రిష్ణకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిఎస్ఎ అధ్యక్షులు ఎంఎం.గౌతం, రాష్ట్ర కో ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి రాజలింగం, బాదె వెంకటేశం తదితరులున్నారు.




## గాయత్రి విద్యానికేతన్‌లో ఆర్ట్స్ ఎగ్జిబిషన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



ఇంటర్నేషనల్ ఆర్టిస్ట్స్ డేను పురస్కరించుకొనిగాయత్రి విద్యానికేతన్‌లో విద్యార్థులు గీసిన పలు అద్భుత చిత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడారు. పాఠశాలలో విద్యతోపాటు విద్యార్థులలో దాగుతున్న అంతర్గత నైపుణ్యాలను గుర్తించి వారిని ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రోత్స హించివారి కళను సమాజానికి పరిచయం చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా అద్భుత చిత్రాలను గీసిన విద్యార్థులు కె.రుత్విక్, కె.ప్రవీణ్, వి.యజ్ఞ తేజు తదితరులను పాఠశాల కరస్పాండెంట్ రజనీ, శ్రీనివాస్ అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సి పాల్ విజయ్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ ప్రశాంత్‌ండ్డి జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
పెద్దపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడు, ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



ఘనంగా జరిగాయి. మంగళవారం వారి నివాంలో తెరాసా నాయకులు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనక పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్య శాలలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్‌విజిల్లా అధ్యక్షుల కొయ్యడ సతీష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, పెంచాల శ్రీధర్, పెద్ది వెంకటేష్, బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, సాబీర్ ఖాన్, వెన్నం రవీందర్, తబ్రేజ్, చొప్పరి అన్వేష్, అరికిల్ల ప్రసాద్, అఖిల్, లయన్స్ క్లబ్ ఎలైట్ డాక్టర్ అశోక్ కుమార్, బొంకూరి సంపత్, పల్లె మధు, మనోజ్‌కుమార్, తాళ్ల కల్యాణ్‌తోపాటు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులున్నారు.

## మృతుని నేత్రాల సేకరణ

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**
మండలంలోని జూలపల్లికి చెందినకాదాసి లక్ష్మణ్ (29) సోమవారం అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తికి నేత్రదానం చేస్తామని తెలుపగా టెక్నిషియన్ అరీఫ్ సహాయంతో నేత్రాలను సేకరించి హైదరాబాద్ వాసన్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కవిత పాల్గొని నేత్రదాతకు నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సమాజ హితాన్ని కాంక్షించి ఇద్దరు అందులకు చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులు దాతతల్లిదండ్రులు మధునయ్య లక్ష్మి ,అక్కలు, బావలు భారతి, కీ॥శే రాజేష్, రమాదేవి, రవి శంకర్‌లకు, సదాశయ ముఖ్యులు శ్రవణ్‌కుమార్, లింగమూర్తి, సాన రామక్రిష్ణా రెడ్డి, ఎన్.రమేష్, డాక్టర్ బీష్మాచారి, చంద్రమౌళి, మధుసూదన్ రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, రాజమౌళి బి.నర్సి ంహాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజేందర్‌లు అభినందనలు తెలిపారు.




## హక్కులను హరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

### ఏసిపికి ఫిర్యాదు చేసిన వార్డు సభ్యుడు

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్యంలో సగటు మానవునికి హక్కులు ఉన్నట్లే తనకు ఉన్న హక్కులను హరిస్తున్న సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మండలంలోని గుంటూరుపల్లి గ్రామ వార్డు సభ్యులు చిన్నపెల్లి పూర్ణకుమార్ నర్సంపేట ఏసిపి ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తాను గుంటూరుపల్లి గ్రామపంచాయతీ 8వవార్డు సభ్యునిగా కొనసాగుతున్నానని గ్రామ పంచాయతీ యాక్ట 2018 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీ సమావేశానికి హాజరయ్యే అర్హత నాకు ఉందని గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలు తెలుసుకునే అర్హత కూడ ఉందన్నారు. కాని స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఏపిఎల్‌పి, టిపివో, డిఎల్‌పివో, ఎంపివోలు తప్పుడు సమావేశపు ఎజెండాలు పన్నుతున్నార్నన్నారు. పంచాయతీ సమావేశపు రికార్డుల్లో తనను సంతకం పెట్టనివ్వడం లేదని పంచాయతీకి సంబంధించిన లెక్కలు అడిగితే చెప్పడం లేదన్నారు. ఇట్టి విషయాలు ఎందుకు చెప్పాలి అంటూ చిన్న చూపు చూస్తున్నారని తన హక్కులను కాలరాస్తున్న సంబందిత అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు.

## పాడైన రోడ్డుకు మరమ్మతులు



**చెన్నారావుపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

గుంతలు పడి పాడైపోయిన ప్రధాన రహదారికి కాంగ్రెస్ నాయకులు మరమ్మత్తు పనులు చేపట్టిన సంఘటన మండలంలో మంగళవారం నెలకొంది. నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి నుండి జోజిపేట నారాయణతండా తిమ్మరాయినిపహాడ్, పాపయ్యపేట వరకు ఉన్న బీటీ రోడ్డు పలు చోట్ల గుంతలు పడి అధ్వాన్నంగా మారిపోయింది. ఈ మార్గంలో బోజర్వు గూడూరు, గుండెంగ, పదహారుచింతల్‌తండా వరకు ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. నిత్యం ప్రయాణికులు పాడైన రోడ్డుతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పాడైపోయినా అటు ఆర్‌అండ్‌బి అధికారులు, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోలేక పోయారు.

**కాంగ్రెస్ నాయకుల మరమ్మతులు....**

కాగా ఈ మార్గంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ మండల నాయకులు స్వచ్చందంగా ముందుకు వచ్చారు. క్రాస్‌రోడ్డు నుండి పాపయ్యపేట వరకు మొరం పోసి గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఉప ఎన్నికలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు. ప్రధాన రహదారులే గుంతలు పడి అధ్వానంగా ఉండగా గ్రామీణ ప్రాంతాల రోడ్ల పరిస్థితి కడు దయనీయంగా మారిందన్నారు. నిధులు కేటాయించి మరమ్మత్తు పనులు చేయాల్సిన ప్రభుత్వానికి ఏమాత్రం దృష్టి పెట్టడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరమ్మత్తు పనులు చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరోద్దీన్, మాజీ ఎంపిటిసి ఇంద్రసేనారెడ్డి, తిమ్మరాయినిపహాడ్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జయరాజు, మొర్రి వీరస్వామి, మండల ప్రభాకర్, కన్నం మదార్, నర్సింహస్వామి, సునీల్, షేక్ ఫయాజ్, మేడి సాయికుమార్, కన్నం వెంకన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపును ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు



**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

నర్సంపేట సిపిఐ కాలనీలో చేతి పంపును సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ ప్రారంభించారు. నర్సంపేట మాదన్నపేట రోడ్డులోని సిపిఐ కాలనీలో నివాసముంటున్న నిరుపేదలకు నీటి సౌకర్యం కోసం బాల వికాస కేంద్రం కోఆర్డినేటర్ ప్రశాంత్ దృష్టికి సమస్యను తీసుకొకపోవడం వారు కాలనీకి వచ్చి సర్వే నిర్వహించి సమస్యను గుర్తించి చేతి పంపులు సాంక్షన్ చేసి బోరు వేసి మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి బాల వికాస కేంద్రం వారు ఇతర దేశాల్లో నివసిస్తున్న భారతీయుల వద్ద నుండి నిధులు సేకరించి నీటి సమస్యలను తీర్చడం కోసం వారు చేస్తున్న కృషి అమోఘమని అందుకు బాలవికాస కేంద్రం వారికి సీపీఐ కాలనీ వాసులు వైపు నుండి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గడ్డం యాకయ్య, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత, సిపిఐ నాయకులు గడ్డం నాగరాజు, మమత, మంజుల, అరుణ, సోములు, సాంబరాజు, వడ్లకొండ స్వామి, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం




**దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి గేమ్స్ మీట్‌లో సన్ని, ప్రణయ్, బాణుప్రకాష్, నాగరాజులు వంద మీటర్ల రన్నింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి, రెండువందల మీటర్ల విభాగంతో తృతీయ బహుమతి సాధించగా విద్యార్థులను సన్మానించారు. ఎస్. ప్రణయ్ జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయి గురుకుల పోటీలకు బానుప్రకాష్, నాగరాజులు ఎంపికయ్యారన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన మార్చి పాస్‌లో సన్ని, ప్రణయ్, భానుప్రకాష్, నాగరాజులు, జిల్లా ప్రథమ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో ఆడితే ఏ పనినైనా అవలీలగా సాధించవచ్చన్నారు. కష్టపడి ఇష్టంతో ఆడితే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, రాజు, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బషీర్, వీరేందర్, కార్తకర్, కృష్ణమూర్తి, సునిత, అనిత, సతీష్, ప్రేమలత, కోమల, బాలకొమురెల్లి, వెంకన్న పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట, ప్రభాతవార్త**



మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో ఎంఆర్‌పిఎస్ టిఎస్ నూతన గ్రామ కమిటిని ఏర్పాటు చేశారు. ఇందుకు నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నర్మెట్ట యాదగిరి, వద్దిరి కుమారస్వామి, మండల అధ్యక్షుడు ఆకులపల్లి ఉప్పలయ్య, ఈదుల అశోక్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గుర్రం స్వామి, ప్రధాన కార్యదర్శిగా చెరిపల్లి రాజు, ఉపాధ్యక్షులుగా సుంకరి పెద్ద రాజు, ప్రధాన కార్యదర్శిగా రొయ్యల భాస్కర్, సహాయ కార్యదర్శిగా జన్ను రమేష్, కోశాధికారిగా సుంకరి రమేష్‌లు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా సుంకరి చిరంజీవి, సలహాదారులుగా సుంకరి సాంబయ్య, జన్ను సమ్మయ్య, అధికార ప్రతినిధిగా సుంకరి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సదిరం రాజులు ఎన్నికయ్యారు.

## పెను ప్రమాదం నుండి బయటపడ్డ బాలుడు

**నర్సంపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



ఐదు రూపాయలు కాయిన్ మింగిన ఓ బాలుడు పెను ప్రమాదం నుండి బయటపడ్డ సంఘటన నర్సంపేట పట్టణ కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సంజు అనే మూడు సంవత్సరాల అబ్బాయి ప్రమాదవశాత్తు ఐదురూపాయల కాయిన్ మింగడం జరిగింది. డాక్టర్ త్రినాథ్ ఈఎన్టీ స్పెషలిస్ట్‌ని సంప్రదించగా డాక్టర్ శశిధర్‌రెడ్డి అనస్థీషియా వైద్యుల సహాయంతో కాయిన్‌ను బయటికి తీయడం జరిగింది. దీంతో అబ్బాయికి పెను ప్రమాదం తప్పింది. తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. డాక్టర్‌ను పలువురు ప్రశంసించారు.

## ఘనంగా పోలీసు సంస్మరణ వారోత్సవాలు

**నెక్కొండ, ప్రభాతవార్త**




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నేడు మండల కేంద్రంలోని నెక్కొండ ఎస్ఐ సీమావర్షిన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు ఘన నివాళ్లు అర్పించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరంగల్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందంతో స్థానిక పోలీసులు కలిసి అంబేద్కర్ సెంటర్లో ఈ రోజు ఉదయం బ్యాండ్ చప్పులతో అమరులైన పోలీసులకు ఘన నివాళ్లర్పించారు. వారి సేవలను గుర్తు చేసుకున్నాము. ఈ నెల 21 నుంచి 31వ తేది వరకు మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా నేడు గౌతమి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతమి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు, పాల్గొన్నారు.

## విద్యుత్‌ను సరఫరా చేయాలి



**దుగ్గొండి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

గత వారం రోజుల నుండి విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో మండలంలోని తిమ్మంపేట ఎస్సీ కాలనీ ప్రజలు ప్రధాన రహదారిపై మంగళవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా మామునూరి విఙ్ఞేష్ మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ అధికారులతో ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. ఈ వర్షాకాలంలో దోమలతో చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు విష జ్వరాలతో దోమలతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ వర్షాకాలంలో విషపు జ్వరాల పట్ల భయంతో క్షణ క్షణం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం గడుపుతున్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ కెపాజిటి పెంచి ఎస్సీ కాలనీకి విద్యుత్ సరఫరా చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే ఎస్సీ కాలనికి విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈదుల గణేష్, కత్తి శ్రీనివాస్, కత్తి రాజు, అనిల్, జన్ను అశోక్, కత్తి శివ, ఈదుల కుషల్, ఈదుల నరేష్, కాసీం, నల్లబెల్లి రాజు, కత్తి విజయ, ఈదుల పుష్ప, కత్తి కవిత, కత్తి రజిత పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

**ఉద్యమం కోసం ఉద్యోగం త్యాగం**

**త్యాగాల నాయకుడికి తగిన గుర్తింపు**

**మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్**

**లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి**

ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :



ఉద్యోమం కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన త్యాగాల నాయకుడు పోరిక గోవింద్ నాయక్‌ని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ నియమించి తగిన గుర్తింపునిచ్చారని మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి అన్నారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్‌గా గోవింద్ నాయక్‌ను నియమించడం పట్ల గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన తెరాస నాయకులు ములుగులో గోవింద్ నాయక్‌ను కలిసి శాలువాతో సన్మానించి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తండ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజలకు గోవింద్ నాయక్ సుపరిచితుడని, నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ నాయకత్వంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నాడని ఆయన తెలిపారు. సర్పంచ్ గట్టు కుమారస్వామి మాట్లాడుతూ నాటి ఉద్యమ నాయకుడైన గోవింద్ నాయక్‌కు గ్రంథాలయం చైర్మన్ ఇచ్చి కేసిఆర్ గుర్తించడం హర్షణీయమని అన్నారు. స్వరాష్ట్రంలో నూతన ములుగు జిల్లా లో మొదటి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఆయనను నియమించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము, వెంకటాపూర్ మండల టిఆర్ఎస్ అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, లక్ష్మీదేవిపేట రైతు బంధు సమితి అధ్యక్షులు వీరగాని సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్‌లు ఉన్నారు.

# అమరవీరుల కుటుంబాలను పరామర్శించిన పాల్వంచ పోలీసులు

పాల్వంచ క్రైం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:





20 సంవత్సరాల క్రితం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మావోయిస్టుల దాడిలో మరణించిన బండి హరినాథ్ కుటుంబాన్ని పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ పరామర్శించారు. ప్రస్తుతం పాల్వంచ పట్టణ పరిధిలోని బొల్లోరుగూడెంలో నివాసం ఉంటున్న బండి హరినాథ్ సతీమణి రాజ్యలక్ష్మీ, కుమారుడు అమృత్ సాయినాథ్, కుమార్తె తేజస్వీలను పరామర్శించారు. అనంతరం హరినాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమను సంప్రదించవచ్చని అన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుతం సమాజంలో మనం ప్రశాంతంగా జీవిస్తున్నామని, వారి త్యాగాలను ఎప్పటికప్పుడు మర్చిపోకూడదని అన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి : కొత్వాల

పాల్వంచ రూరల్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం దీపావళి పర్వదినం సందర్భంగా జగన్నాథపురం పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో కొత్వాల దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అయ్యప్పదీక్ష తీసుకున్న తర్వాత మొదటిసారిగా కొత్వాల పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ బేతంశెట్టి విజయ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నందా ఆనయక్, గంధం నరసింహారావు, గందం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29న ఉద్యోగులకు కౌన్సిలింగ్ : రజాక్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియాలో విధులకు గైర్హాజవుతున్న ఉద్యోగులకు ఈ నెల 29వ తేదీన కౌన్సి లింగ్ నిర్వహిస్తున్నట్లు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. గుర్తింపు సంఘం విజ్ఞప్తి మేరకు ఏరియా జీఎం జక్కం రమేష్ చొరవతో విధులకు గైర్హాజరవుతున్న వారి కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్‌లో పాల్గొనాలని చెప్పారు. అన్ని మైన్‌లు, ఓసీపీలు, డిపార్ట్‌మెంట్‌లలో గైర్హాజరవుతున్న ఉద్యోగుల ఇండ్లకు సంక్షేమాధికారి, పిట్ కార్యదర్శులు వెళ్లి వారిని కౌన్సి లింగ్ చేసి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకొని ఉద్యోగం చేస్తేనే కుటుంబ సభ్యులు బాగుంటారని, వారికి 29వ తేదీన తీసుకురావాలని చెప్పారు.

## 28న తిమ్మంపేటలో ఉచిత వైద్యశిబిరం

ములకలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

భద్రావలం ఐటీడీఏ, వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఈనెల 28న ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మంగపేట పీహెచ్‌సీ వైద్యురాలు ఉదయలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ శిబిరం 28న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందని, శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించిన వైద్యనిపుణులు హాజరై శిబిరానికి వచ్చిన వారికి ఆరోగ్యపరీక్షలు చేస్తారన్నారు. గర్భిణులకు స్కానింగ్, అన్ని రక్తపరీక్షలు చేయడం జరుగుతుందని, మండలంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ములుగు వార్త

## స్త్రీలు ఎదురులేని శక్తిగా ఎదగాలి

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్ యాదవ్**

ములుగు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :



ప్రతి ఒక్క స్త్రీ ఎదురులేని శక్తిగా ఎదగాలని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. వెల్ ఆఫ్ లైఫ్ చర్చ్, బేతని హౌజ్ ఆఫ్ ప్రేయర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీల రీట్రీట్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీలు ఓపిక సహనానికి ప్రతిరూపాలని, కుటుంబంలో వచ్చే ఇబ్బందులను సమయస్ఫూర్తితో జయించవచ్చని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను మనోధైర్యంతో ఎదుర్కోవాలని ఆమె సూచించారు. కాగా ఇదే వేదికపై ఎంపీపీతో పాటు ఆమె భర్త గండ్రకోట సుధీర్ యాదవ్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## భారత్ జోడో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

వెంకటాపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బానోతు భాస్కర్, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు మూడు శ్రీనివాస్, గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు చిర్ర హరీష్, పీఏసీఎస్ డైరెక్టర్ నక్క శంకర్, నాయకులు మద్దెల రమేష్, అల్లం తిరుపతి, ముడిగె బంగారి, నత్రం సారయ్య, గోస్కుల రమేష్, బీరెల్లి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఇంట్లో అగ్ని ప్రమాదం

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండల కేంద్రంలోని బండ్ల తిరుపతమ్మ ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురవడంతో ఇల్లు కొంత మేర కాలిపోయింది. ఇంట్లో ఉన్న సామాన్లు కాలిపోయి నష్టపోయారు.గ్రామ సర్పంచ్ ఊర రవిందర్ రవిందర్ రావు ఇల్లును పరిశీలించి వారికి ఆర్థిక సాయం అందించారు.ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి ప్రభుత్వం ద్వారా పరిహారం అందేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు.



# పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలి

**-బల్దియా డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్**

**-ఆర్ఐలతో సమీక్షా సమావేశం**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



గ్రేటర్ వరంగల్ మహానగర ప్రజల నుంచి అందినటువంటి పలు సమస్యలపై, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని బల్దియా డిప్యూటీ కమీషనర్ అనిసుర్ రషీద్ అధికారులకు సూచించారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో డీసీ జోనాతో కలిసి రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లతో సర్కిళ్ళ వారీగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు అధికారులతో సమీక్ష నిర్వహించామని అలాగే సిటీజన్ చార్జర్‌ను పక్కాగా అమలు చేయాలని, నిర్ధిష్ట గడువులోగా ఫైళ్ళు క్లియరెన్స్ చేపట్టడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల నుంచి స్వీకరించిన వినతులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ జోనా, ఆర్ఓలు సుదర్శన్, షహాజాదీ బేగం, శ్రీనివాస్, సూపరింటెండెంట్లు అనిల్, హబీబ్, ఐటీ మేనేజర్ రమేష్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులు.. గ్రామాల్లో జోరుగా బెల్ట్ దుకాణాలు

**-పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

ఎల్కతుర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని వివిధ గ్రామాల్లో మద్యం షాపులు కిరాణం షాపులాగా వెలిశాయని ప్రజలు అంటున్నారు. వివరాల్లోకి వెళితే ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న రెండు మద్యం దుకాణాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని కనీసం టాయిలెట్ శుభ్రత లోపించందని కస్టమర్లు తెలియజేస్తున్నారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ రేటు కంటే రూ. 20లు ఎక్కువ అమ్ముతూ పర్మిట్ రూమ్‌లో కనీస సౌకర్యాలు లేవని. పరిశుభ్రత లోపించిందని దుర్వాసన కంపుతో వెదజల్లుతుందని పర్మిట్ రూంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని నిలదీసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఒక్కొక్క గ్రామంలో 10నుంచి 15వరకు బెల్ట్ షాపులు వెలిశాయని



అంటున్నారు. ఇవేవి పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు మామూలు మత్తుతో నిద్రమత్తులోకి జారుకుంటున్నారని, సర్వసభ్య సమావేశంలో నాయకులు అధికారులు ఎక్సైజ్ అధికారులను మండలంలో 150 నుండి 200 వరకు గ్రామాల్లో కిరాణం షాపుల్లాగా వెలిసి విద్యార్థులు రోజు వారి కూలిచేసే వారు మద్యం మత్తులో యువత మునుగుతున్నారని, గ్రామాల్లో కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉందని జిల్లాలో ఎక్సైజ్ శాఖ ఉన్నట్టా లేనట్టా? అని గ్రామాల్లో ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా మండల కేంద్రానికి రెండు వైన్ షాపులను ప్రభుత్వం సాంక్షన్ చేయగా పర్మినెంట్ రూంలో కనీస వసతులు లేవని ప్రభుత్వ నిభందనల ప్రకారం కిలోమీటర్ , రెండు కిలోమీటర్ల దూరంలో వైన్స్ ఉండాలని తెలిపినప్పటికీ వైన్స్ యజమానులు పట్టించుకోకుండా రోడ్డు పక్కనే యజమానులు ఏర్పాటు చేశారని మద్యం షాపులో కొనుక్కొని రోడ్లపైనే సేవిస్తున్నట్లు వారు తెలిపారు. ఎమ్మార్పి రేట్ కంటే అధికంగా తీసుకొని ప్రజలను కస్టమర్లను ఇబ్బందికి గురిచేస్తున్న క్రమంలో ఇటు ప్రభుత్వం ఎక్సైజ్ అధికారులు పట్టింపు కరువైందని ఈ సందర్భంగా కస్టమర్లు తెలియజేశారు. వైన్స్‌లలో కనీస వసతులు లేనందున యాజమాన్యం సంపాదనకు మరిగి వైన్స్ అధికారులు నిర్లక్ష్యంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు అన్నారు.

# తూర్పు ఎమ్మెల్యే నరేందర్‌పై తప్పుడు ప్రచారం

**-తిప్పి కొట్టిన చేనేత నారాయణ కుటుంబం**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా చౌటుప్పల్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రచారంలో చేనేత మగ్గంపై కాలువేశారని ఇతర పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని తమకు మేలు చేయటానికొచ్చిన ఎమ్మెల్యే పై నిందలేశారంటూ నేతన్న నారాయణ కుటుంబం ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్, బీజేపి తప్పుడు ప్రచారం చేసి తమను కూడా బద్నాం చేశారంటూ నారాయణ కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా నిరుపేద నేతన్నలు, కార్మికుల కష్టాలు తెలిసిన ఓ ప్రజాప్రతినిధి పై నిందలు వేయడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, నాయకులు నిజా నిజాలు తెలుసుకొని తప్పుడు ప్రచారాలు మానుకోవాలని నేతన్న బత్తుల నారాయణ, టీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు 22వ డివిజన్ కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి, ముఖ్య నాయకులు, నేతన్నలు స్థానికులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

# రోడ్డు ప్రమాదాల, సైబర్ క్రైం పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ధర్మసాగర్ పోలీసులు

**-రోడ్డు భద్రత, సైబర్ క్రైం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

**-పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహణ**

**-ఉత్సాహంగా పాల్గొన్న జేఎంజే కళాశాల విద్యార్థులు**

ధర్మసాగర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మండలంలోని కరుణాపురం జేఎంజే కళాశాల విద్యార్థులకు ధర్మసాగర్ పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ క్రైం అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై ఫిలప్ రాజు సైబర్ క్రైం పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డుప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విద్యార్థులకు అవగాహణ కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ విజయ మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ మోసాలు ఎక్కువవుతున్నాయని, అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసుల సూచనలను తూచ తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లలుమరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. అనిత కో ఆర్డినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, ధర్మసాగర్ పోలీస్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇండ్లు ఇస్తానన్నాడు...అందుకే ఆ స్థలంలో ఇండ్లు కట్టలేకపోయాము

**ఎస్సీలకు కెటాయించిన స్థలాలను స్వాదీనం చేసుకోవద్దని ఎమ్మార్వోకు వినతి**

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో పేదల ఇండ్ల కోసం కెటాయించిన ప్రాథమిక పాఠశాల వెనకాల ఉన్న స్థలాన్ని స్వాదీనం చేసుకోవద్దని పులిగిల్ల గ్రామంలోని ఎస్సీ మాల కులస్థులు చక్రపాణి,సారయ్య బొల్లె సురేష్,బొల్లె శంకర్,కొడెపాక నరేష్ కొడెపాక వెంకటేష్ వీరితో పాటు మరి కొందరు నడికూడ ఎమ్మార్వో మహేందర్‌కు వినతి పత్రం ఇచ్చారు.పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తామని చెప్పాడని అందుకే ఆ స్థలంలో ఇల్లు కట్టుకోలేకపోయామని పేర్కొన్నారు.ప్రభుత్వం ద్వారా డబుల్ బెడ్‌రూమ్‌లు సాంక్షన్ చేయించి ఇండ్లు కట్టించాలని ఎమ్మార్వోకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.



జనగామ వార్త

# జనగామ ఫుడ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళకు అపూర్వస్పందన



**ప్రభాతవార్త ప్రతినిధి జనగామ :**

జనగామ జిల్లాకేంద్రంలో మంగళవారం అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వరంగల్‌జోన్ అధికారిణి పి.అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళాకు మంచి స్పందన వచ్చింది. జిల్లా వ్యాప్తంగా వ్యాపారులు లైసెన్స్ రిజిస్ట్రేషన్‌లకోసం 55మంది దరఖాస్తులు చేసుకున్నట్లు జిల్లా ఇన్‌చార్జి ఫుడ్‌సేఫ్టీ అధికారి పి.స్వాతి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వ్యాపారులకు నిర్వహించడంతోపాటు ఎగుమతి, దిగుమతులకు ప్రభుత్వం నుంచి అనుమతి పత్రం ఉండాలని అందులో భాగంగానే మేళా నిర్వహించినట్లు తెలిపారు. లైసెన్స్ పొందడం ద్వారా ఆహార వ్యాపారానికి చట్టపరమైన ప్రయోజనాలను అందించవచ్చని చెప్పారు. లైసెన్స్ పొందిన వ్యాపారులందరూ కూడా ఫుడ్ సేఫ్టీ చట్టపరిధిలోకి వస్తారని లైసెన్స్ పొందిన వారు వారి వ్యాపారులకు సంబంధించి అన్ని లైసెన్సింగ్ నిబంధనలు పాటిస్తూ ఆహార పరిరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా వ్యాపారాలు జరపాలని సూచించారు. ఎవరైతే ఇప్పటికీ ఫుడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పొందని వారు తప్పనిసరిగా తక్షణమే తీసుకోవాలని, లేకుంటే ఆరునెలల జైలుశిక్షతోపాటు ఐదులక్షల జరిమానా విధించబడుతుందని వ్యాపారులకు హెచ్చరించారు. కార్యక్రమంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు స్వాతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసిన వారిపై కేసునమోదు

**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

సివిల్‌కోర్టులో ఉన్నటువంటి కేసు తగాదాలను పరిష్కరిస్తామని డబ్బులు తీసుకుని మోసం చేసిన పెద్దమనుషులపై కేసునమోదు చేసినట్లు సీఐ అల్లె రాఘవేందర్ సోమవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నమిలిగొండ గ్రామానికిచెందిన పెద్దపుంద్ర కుమార్‌రెడ్డికి అదే గ్రామానికి చెందిన లక్కిరెడ్డి రవీందర్‌రెడ్డి ఇద్దరి మధ్యలో డబ్బు తగాదా విషయంపై సివిల్ కోర్టులో కేసు నడుస్తున్నది. ఈ విషయంపై అదే గ్రామానికిచెందిన పురమని ఐలోని, లక్కిరెడ్డి రాంరెడ్డి, మారాల వేణు, ఎలిరెడ్డి నర్సిరెడ్డిలను బాధితుడు పెద్ద పుంద్రకుమార్‌రెడ్డి సంప్రదించగా ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని ఫిర్యాదు దారిని దగ్గర ఐదు లక్షలు సదరు పెద్దమనుషులు తీసుకున్నారు. సమస్య పరిష్కరించక పోయేసరికి బాధితుడు డబ్బులు తీసుకున్న పెద్దమనుషులను ఈవిషయమై అడడగా ఐదులక్షలు సరిపోవని 8లక్షలు ఇస్తేనే సమస్య పరిష్కారం చేస్తామని లేదంటే కేసు విత్‌డ్రా చేయించమని ఆ పెద్దమనుషులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారన్నారు. విసిగిన బాదితుడు కుమార్‌రెడ్డి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసునమోదు చేసి విచారణ ప్రారంభించామని సీఐ రాఘవేందర్ తెలిపారు.

# బీఎన్‌కెఎస్ జిల్లా కమిటీ ఎన్నిక

**జనగామ,అక్టోబరు 25, ప్రభాతవార్త:**

జనగామ పట్టణంలోని సీఐటీయు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా రెండవ మహాసభ జరిగింది. ఈ మహాసభలో జిల్లా కమిటీని, తెలంగాణ భవన నిర్మాణ సంఘం అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ అధ్యక్షులుగా జోగు ప్రకాష్‌తాండ్ర ఆనందం ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నాకర్, కోటంరాజు సీఐటీయు జిల్లాప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు అన్నబోయిన రాజు, మంద సంపత్, సహాయ కార్యదర్శి యాతం సమ్మయ్య,అమర బోయిన బాబు, జిల్లా కమిటీ సభ్యులుగా తుర్కపల్లి మల్లేశ్, రాగల్ల అంజయ్య, ఐలోని పుష్ప, బుగ్గ అంజమ్మ, జనగామ జిల్లా కమిటీగా 11మందితో ఎన్నుకోవడం జరిగింది.

# ఘనంగా దీపావళి వేడుకలు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

దీపావళి పండుగ జీవితాలలో చీకట్లను పారద్రోలి వెలుగులు నింపేపండుగ... అటువంటి దీపావళి పండుగను సోమవారం జనగామ జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలలో ప్రజలు అత్యంత పవిత్రంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ.. ఆశ్వయుజ మాసంలో కృష్ణపక్షంలో దీపావళి పండుగను జరుపుకుంటారు. అంధకారాన్ని తొలగించి వెలుగులను తీసుకవచ్చే సంకేతంగా భావిస్తారు. దీపావళి పండుగ సందర్భంగా అందరూ ఇల్లంతా దీపాలను వెలిగించి సంపదకు, అదృష్టానికి, శ్రేయస్సుకు ప్రతీక అయిన లక్ష్మీదేవిని ప్రత్యేకంగా పూజించారు. సోమవారం ఉదయం బ్రహ్మముహూర్త కాలంలో మంగళహారతులు తీసుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. మంగళవారం సూర్యగ్రహణం సందర్భంగా సోమవారం సాయంత్రం లక్ష్మీపూజ నిర్వహించారు. అనంతరం ఇళ్లముందు దీపాలు వెలిగించి చిన్నాపెద్దా అందరూ కూడా సంతోషంగా బాణాసంచా కాల్చారు.

# వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

**జనగామ టౌన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్, మరిగడి గ్రామాలలో వేర్వేరు సంఘటనలో ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. సంఘటనలపై ఇంటి యజమాని గుండేటిపాండు, బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలోని డాక్టర్ గుండేటి పాండుకు రెండు ఇండ్లు ఉండగా ఒక ఇంటిలో పాండు నివాసం ఉంటుండగా మరో ఇంట్లో ఒరిస్సాలోని పాలపట్నంకు చెందిన ప్రమోద్‌కుమార్ అతని భార్య జయశ్రీ, కుమారుడు, అతని అత్త, మామ, బావమరిదిలతో కలిసి నివాసం ఉంటు స్థానికంగా ఉండే దేవి రైస్‌మిల్లులో పనిచేస్తున్నట్లు తెలిపారు. సోమవారం భార్యభర్తలు ఇరువురు ఫోన్ విషయంలో తగాదాపడగా అట్టి విషయంలో మనస్తాపం చెందిన ప్రమోద్‌కుమార్ తాను ఉంటున్న ఇంట్లోకి వెళ్లి చీరతో ఉరిపెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

– జనగామ మండలం మరిగడి గ్రామం కోటగుట్ట తండాకు చెందిన రవి అప్పులబాధ భరించలేక ఇంట్లో లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. ఈసంఘటనపై ఫిర్యాదురాలు జ్యోతి, ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... మరిగడి గ్రామం కోటగుట్టతండాలో వ్యవసాయం చేసుకుంటున్న రవి సోమవారం రాత్రి కుటుంబ సభ్యుల అందరు భోజనం చేసిన అనంతరం బయటకూర్చుని మాట్లాడుతుండగా జ్యోతి భర్త రవి విచారంగా కూర్చొని ఉండడం గమనించిన కారణం ఏమిటని అడగగా పత్తిపంటకు చేసిన అప్పుతో ఏమీ తోచడం లేదని చెప్పి మనస్థాపంతో బాత్రూంకు వెళ్లివస్తానని చెప్పి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడని తెలిపారు. ఎంతసేపటికి రాకపోయేసరికి రవి భార్య జ్యోతి తలుపులు తోసుకుని వెళ్లిచూడగా లుంగీతో ఫ్యాన్‌కు రవి ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడని, ఈవిషయమై కుటుంబ సభ్యులందరికి తెలిపి చికిత్స నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా డ్యూటీడాక్టర్ చూసి అప్పటికే మృతిచెందినట్లు తెలిపాడన్నారని తెలిపారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# సీఐటీయు కన్వీనర్‌గా పొదల నాగరాజు

**రఘునాథపల్లి, అక్టోబరు 25, ప్రభాతవార్త:**



సీఐటీయు రఘునాథపల్లి మండల కన్వీనర్‌గా అశ్వరావుపల్లి గ్రామానికిచెందిన పొదల నాగరాజు ఎన్నికయ్యారు. సీఐటీయు మండల 8వ మహాసభలో సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు సమక్షంలో సీఐటీయు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మండల నూతన కన్వీనర్ పొదల నాగరాజుతోపాటు సభ్యులుగా బైరగోని బాలయ్య, కడారి ఆంజనేయులు, షాడ వెంకటయ్య, ఇంజ వెంకటస్వామి, నీల మోహన్, వారాల రాజు, తోటకూరి నరేష్, తురుగొండ ఎల్లస్వామి, రంగు అంజయ్య, దామెర రమేష్, చిట్యాల అబ్బయ్య, కావటి మహేందర్, కౌడ మల్లేశ్, వెళ్తే వీరస్వామి ఎన్నికయ్యారు. అలాగే ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులుగా బైరగోని బాలయ్య, మండల కార్యదర్శిగా కడారి ఆంజనేయులు, కోశాధికారిగా మద్దూరి యాదగిరి ఎన్నికయ్యారు.

# సమస్యల వలయంలో ఇప్పగూడెం గ్రామం..

– గ్రామ అఖిలపక్షం ఆధ్వర్యంలో వార్డుల వారీగా పరిశీలన



**స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఉన్న మౌళికమైన సమస్యలు పరిష్కరించాలని అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వార్డుల వారిగా పరిశీలన చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కత్తుల కట్టయ్య, సీపీఎం గ్రామకార్యదర్శి గట్ల మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొడెపాక యాకయ్య, టీఆర్ఎస్ నాయకులు పల్లెరవి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలో డ్రైనేజీ సరిగా లేక మోరీలో నీరు నిలవడం వలన దోమలు కుట్టి గ్రామస్తులు డెంగ్యూ మలేరియా తదితర రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ఉన్నత పాఠశాల నుంచి ముత్యాలమ్మ గుడి మీదుగా పోయే డ్రైనేజీ కాలువను మరమ్మతులు చేయించాలని గ్రామంలోని మోరీలను వెంటనే తీయించాలని కోరారు. గ్రామంలో సీసీరోడ్లు వేశామని చెప్పుకుంటున్న గ్రామ పాలకవర్గం ఒకటవ రెండవ వార్డులలో సీసీరోడ్డు లేక మొరం పోయకపోవడంతో వార్డుమొత్తం కూడా నీరు నిలిచి ఇంట్లోనుంచి బయటకు వెళ్లడానికి కూడా వీలు లేకుండా ఉందన్నారు. అలాగే గ్రామంలోని ముఖ్యమైన కూడళ్లలో రోడ్లు గుంతలు పడి వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హైస్కూల్ చుట్టూ పిచ్చిమొక్కలు ఉండటం వలన దోమలు, పాములు, తేళ్ల వలన విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులు, పాలకులు పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. పూర్తిస్థాయిలో సర్పంచ్ లేకోవడం వల్లనే ఇదంతా జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే అలాగే పై అధికారులు వెంటనే స్పందించి గ్రామానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించాలని వారు కోరారు. పైసమస్యలు పరిష్కరించని యెడల ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు లింగనబోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గొడుగు రాజు, కాంగ్రెస్ సీపీఎం, టీఆర్ఎస్ నాయకులు పోలాసు పరమేశ్వర్, వంగపండ్లసోమయ్య, పిట్టల శ్రీను, సట్ల రాములు, న్యాయం సంపత్‌రెడ్డి, నడిగోటి కృష్ణమూర్తి, పిట్టల నాగేష్, రామగోని ప్రభాకర్, శాతాపురం రవి, సాంబయ్య, తోటకూరి అనిల్, డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్వింటాకు 3వేలు పెంచాలి

**జఫర్‌గడ్, ప్రభాతవార్త:**



రైతులు పండించిన వరిధాన్యానికి మద్దతు ధర పెంచి మండలంలోని అన్ని గ్రామాలలో ఐకేపీ కేంద్రాలు తక్షణమే ప్రారంభించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతుసంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య అన్నారు. ఈసందర్భంగా తమ్మడపల్లి(జి) గ్రామంలో జరిగిన రైతుసంఘం సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా జనగామ జిల్లాలో వరిసాగు పెరిగినందున తక్షణమే ఐకేపీ కేంద్రాలు ప్రారంభించాలని, వాతావరణ శాఖ హెచ్చరికలు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పడంతో రైతులు పంటల కోతలు ప్రారంభించారని కానీ కనీస మద్దతు ధర లేకపోవడం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభించకపోవడం వలన వ్యాపారస్తులు దళారీలు రైతులను దోచుకుంటున్నారని తక్షణమే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించి గన్నిబ్యాగుల కొరత, హమాలీకొరత తీర్చి ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం రైతులు పండించిన పంట మద్దతు ధర కల్పించి అదనంగా 50శాతం ఇవ్వాలని, కేరళ రాష్ట్రం తరహా బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గుండెబోయిన రాజు, శంసోద్దీన్, వడ్లకొండ సుధాకర్, వేల్పుల పెద్దరాములు, గుండెబోయిన రోజా తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# కన్నుల పండువగా దీపావళీ వేడుకలు

## -ఇంటింటా భక్తి శ్రద్ధలతో పూజలు

## -పండగ వాతావరణంలో వేడుకలు

భూపాలపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు మండలాల్లో ప్రజలు దీపావళీ పండుగను అత్యంత వైభవంగా కుటుంబ సభ్యుల మధ్య నిర్వహించుకున్నారు. దీపావళీ పండుగను పురస్కరించుకొని ప్రజలు తమ ఇండ్లకు సున్నం,





రకరకాల రంగులు వేసి అలంకరించారు. అంతే కాకుండా రంగులతో కూడిన విద్యుత్ కాంతులను విరజిమ్మే విధంగా చిన్న చిన్న కరెంటు దీపాలతో ఇండ్లను అలంకార ప్రాయంగా తీర్చిదిద్దుకున్నారు. ఇండ్లకు మామిడి, అరటి తోరణాలు కట్టి, బంతి పూల దండలను కట్టారు. పండుగ సందర్భంగా దూర ప్రాంతాల్లో ఉండే వారంతా ఒక చోటికి చేరటంతో పలకరింపులు, ఆనందాలు వచ్చి సంతోషకర వాతావరంలో పండుగను జరుపుకోవటం జరిగింది. సోమవారం బోగి పండుగ అయినప్పటికి మంగళవారం సూర్య గ్రహణం ఉన్నందున కొంత మంది సోమవారం శ్రీశ్రీ కేదారీశ్వర వ్రతంను అత్యంత వేడుకగా కుటుంబ, బంధువుల సమక్షంలో జరుపుకున్నారు. మరికొంత మంది బుధవారం వ్రతంను నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నారు. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు నూతన వస్త్రాలతో సిద్ధం కాగా వ్రతం సందర్భంగా ఇండ్లలో పిండి వంటలు, పలురకాల ఆహార పదార్థాలను సిద్ధం చేసి పండగను జరుపుకున్నారు. వ్రతం లేని వారు వ్యాపార, వాణిజ్య, ఫైనాన్స్, ఇతర సంస్థలు లక్ష్మిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాల ముందు అరటి తోరణాలు, బంతిపూలు, మామిడి ఆకులు కట్టి పండగను అత్యంత కన్నుల పండువగా జరుపుకున్నారు. వేద పండితుల సమక్షంలో కుటుంబ సభ్యులతో లక్ష్మివ్రతం చేసి మరింత వృద్ధి చెందాలని ఆకాక్షించారు. పలువురు గోవులకు పూలదండలు వేసి పూజలు చేశారు. దీపావళీ పండుగను పురస్కరించుకొని అంబేద్కర్ సెంటర్, గణేష్ చౌక్‌ల వద్ద రకరకాల పూలు, ఆకులు, దీపాలు తదితర వస్తువులతో సందడి వాతావరం నెలకొంది. వస్త్ర, కిరాణ తదితర



దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. ఇతర ప్రాంతాల నుండి వచ్చేందుకు, పోయేందుకు ప్రజలు వెళ్లటం వలన బస్ స్టాండ్ రద్దీగా మారింది. పండుగ సందర్భంగా టపాసులను పెద్ద ఎత్తున పేల్చారు. భూపాలపల్లి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతంలో పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి.

# నేడు రక్తదాన శిబిరం

భూపాలపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

పోలీస్ సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని బుధవారం జిల్లా ఆర్మూడ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరంను నిర్వహించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమంలో ప్రజలు, యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

# టిఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నికలు

మల్హర్‌రావు, అక్టోబర్ 25, ప్రభాతవార్త



టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు సోమవారం టిఆర్ఎస్ పార్టీ మల్హర్‌రావు మండల మహిళా అధ్యక్షురాలు వంతకాని చంద్రకళ-సంపత్‌ల ఆధ్వర్యంలో రుద్రారం, అన్సాన్‌పల్లి టిఆర్ఎస్ ఆపర్టీ మహిళా గ్రామ కమిటీల ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ రుద్రారం గ్రామ అధ్యక్షురాలిగా నౌన్ల సరిత, ఉపాధ్యక్షురాలిగా కాటారం సమ్మక్క, అన్సాన్‌పల్లి గ్రామ అధ్యక్షురాలిగా బానోతు రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా ఎడ్ల సులోచన, ప్రధాన కార్యదర్శిగా కేదారి సరోజన, కోశాధికారిగా రమ, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ మహిళా గ్రామ కమిటీ ఎన్నిక

## -గ్రామ అధ్యక్షురాలిగా మంతెన భవాని

కాటారం, అక్టోబర్ 25, ప్రభాతవార్త

టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు కాటారం మండల కొత్తపల్లి గ్రామంలో టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత తెలిపారు. ఈమేరకు ఎన్నికైన గ్రామ కమిటీకి నియామక పత్రాన్ని డా.సుజాత అందజేశారు. గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలిగా మంతెన భవాని, ఉపాధ్యక్షురాలిగా పాగే జానకి, కార్యదర్శిగా బొల్లి ప్రత్యూష, సంయుక్త కార్యదర్శిగా మొగుళ్ల లక్ష్మీ, ప్రచార కార్యదర్శిగా పెద్ది శ్యామల, చిర్ర రాజేశ్వరి, కోశాధికారిగా బోగిరి ఉమ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది లకుమయ్య, ఉపసర్పంచ్ బోగిరి రవి, చీర్ల బాపురెడ్డి, వార్డు సభ్యులు, అజ్మీర వేణు, రాజ్ కుమార్, అజ్మీర దేవా, పాగే మల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒగ్గు పూజారులు సభ్యత్వం తీసుకోవాలి

భూపాలపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త



ఒగ్గు పూజారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తమ సభ్యత్వం తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీమల్లిఖార్జున ఒగ్గు పూజారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కంచు రాజయ్య కురుమ కోరారు. పట్టణంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒగ్గు ఈర్తీ ఉన్న పూజారులు జిల్లా కమిటీలో సభ్యత్వం తీసుకోవాలని, ఈనెల 31 వరకు సభ్యత్వ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, నవంబర్ 5న జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున సమావేశం నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కావటి చిన్న కొమురయ్యయాదవ్, కురుమ అశోక్ కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్కే శ్రీకాంత్ యాదవ్, కోశాధికారి కంచ రాజేందర్, సలహాదారులు కంబాల రాజయ్య, సహాయ కార్యదర్శి ముస్కే నాగరాజు, కంచ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

భూపాలపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ 100 పడకల ఆసుపత్రిలో మంగళవారం రోగులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డి ఆదేశాను సారం వంద పడకల ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులకు అన్నదానం చేయగా అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మాట్లాడుతూ జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. టూకే, ఫైవ్‌కే, టెన్‌కే రన్, ఆటల పోటీలు, ఉచితంగా కోచింగ్ నిర్వహణ, ఉచిత డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ నాయకులు గమల్ల ప్రేమ్‌కుమార్, జయంత్, భాస్కర్ పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను తెలంగాణ రాష్ట్రంలో విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భారత్ జోడో యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల నుండి భారతదేశంలో ఎన్నడూ లేని విధంగా గత 8 సంవత్సరాల నుండి బీజేపీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చురేపి విద్వంసాలకు పాల్పడుతుందని అన్నారు. అంతేకాకుండా పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను పలు మార్లు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలపై పెనుభారం



మోపిందని ఆరోపించారు. దేశంలో విద్వంసంను తట్టుకోలేక రాహుల్‌గాంధీ దేశ వ్యాప్తంగా భారత్‌జోడో యాత్రను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే యాత్రను కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, తెలంగాణ ఉభయ జిల్లాల ఐఎన్‌టియుసి ప్రచార కార్యదర్శి పసునూటి రాజేందర్, అధికార ప్రతినిధి అజ్మీర జంపన్న, ఎస్‌టి విభాగం జిల్లా అధ్యక్షుడు పోరిక సమ్మయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు గద్దె సమ్మిరెడ్డి, బట్టు కర్నాకర్, వెంపటి భువన సుందర్, వెన్నపురెడ్డి మహేష్‌రెడ్డి, తూడి భాస్కర్‌రెడ్డి, కే రాజన్న, బుర్ర కొమురయ్య, శనిగరం శ్రీనివాస్, బేతెల్లి మదుకర్‌రెడ్డి, బొడ్డు అశోక్, హుస్సేన్, కూకట్ల రాజయ్య, సమ్మయ్య, బౌతు రాజేష్, పొనగంటి శ్రీనివాస్, ఐలవేని శ్రీనివాస్, కాగితోజు రమణాచారి పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా దీపావళి వేడుకలు

- ఏ ఇంట చూసినా సందడి
- ఎక్కడ చూసిన టపాకాయిల మోతలు
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీపావళి సంబురాలు





మహబూబాబాద్, ప్రభాతవార్త:

గత సంవత్సరం కరోనా మహమ్మారి కారణంగా ప్రజలంతా దీపావళి వేడుకలను జరుపుకోకుండా ఉన్నారు. ఈ సంవత్సరం దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజలు గత కొన్ని రోజుల నుండి పండుగకు కావల్సిన సామాగ్రిని సమకూర్చుకొని బంధుమిత్రులను ఇంటికి పిలుచుకొని సోమవారం జరిగిన దీపావళి పండుగ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దీపావళి సంబురాలను ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, ఇతర నాయకులు టపాకాయలు కాలుస్తూ కాకర పుల్లలను వెలిగిస్తూ సాయంకాలంలో క్యాంపు కార్యాలయం ముందు సంబురాలు జరుపుకున్నారు. అలాగే మండ పరిధిలోని వివిధ గ్రామాలలో సామాన్య ప్రజల నుండి స్థానిక ప్రజాప్రతినిధుల నుండి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ సోమవారం రావడంతో శివుని పూజించే భక్తులు ఆయనకు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉండి పలు దేవాలయాలతో పాటు వారి నివాసాలలో శివునికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి ముందు సాయంకాలంలో కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు.

# చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:

రాంపురం సమీపంలోని పాఖాల యేటి చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చపట్టి రహదారి సౌకర్యం కల్పించాలని పార్టీలకు అతీతంగా యువత ఆద్వర్యంలో రాంపురం గ్రామస్తులు పంచాయితీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రతియేటా వర్షాకాలం మొదలైతే చాలు గార్ల, పట్టణాలకు వెళ్ళాలంటే సరియైన రహదారి సౌకర్యం లేక రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధి గిరిజన తండాల ప్రజలు అవస్థలు పడుతువస్తున్నారన్నారు. చెక్‌డ్యాం మీదుగా వెళ్తు ప్రతియేటా ప్రమాదాలు జరుగుతు, వరదప్రమాదంలో చిక్కుకొని ప్రాణాలు కోల్పోయిన, కాపాడపడి ప్రాణాలను దక్కించుకున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయని, యేండ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. నిధులు మంజూరు అయినాయని, నమ్మించడానికి తూతూగా సర్వేలు చేపట్టి తెరాస ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందన్నారు. చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామసభలో తీర్మాణం చేయాలని పంచాయితీ కార్యదర్శి అజ్మీర కుమార్‌కి వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో రాంపురం, మద్దివంచ పంచాయితీలకు చె ందిన యువత జగదీష్, రాజేష్, సతీష్, వెంకటేష్, నిఖిల్, దుర్గా, వేణు, పవన్, లక్ష్మీనారాయణ, బిక్షపతి, సాయి, గ్రామస్తులు, తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ నాయకుల దీపావళి శుభాకాంక్షలు



గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:

మండల బిఆర్ఎస్ నాయకులు ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్,లను మర్యాదపూర్వకంగా కలుసుకొని దీపావలి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బిఆర్ఎస్ మండల అద్యక్షులు, సొసైటి వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ఆద్వర్యంలో ఎమ్మెల్యేను కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, టపాసులు అందించి మర్యాదపూర్వకంగా ఆత్మీయంగా దీపావలి శుబాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమే చేతుల మీదుగా టపాసులు కాల్పించి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రు, మండలతెరాస మైనార్టి అద్యక్షులు షఫియుద్దిన్, తెలంగాణ యాదవమహాసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు, తెరాస మండల ఉపాద్యక్షులు ఎద్దులక్ష్మణ్, మండల యూత్ అద్యక్షులు కట్టారమేష్, పట్టణ అద్యక్షులు గాజుల గణేష్, పట్టణప్రదానకార్యదర్శి ఇస్లావత్ రావూజినాయక్, నాయకులు రెడ్డిమల్లఉమేష్, డిజెశ్రీను, లచ్చునాయక్, టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు యాకూబ్‌పాష, తదితరులున్నారు.

# జోడోయాత్ర విజయవంతాన్ని కాంక్షిస్తూ దీపాలు



గార్ల, అక్టోబర్25 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా కాంగ్రేస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడోయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసుకోవాలని కాంక్షిస్తు సీతంపేట ఎంపిటిసి, ఇల్లందు నియోజకవర్గ మహిళా నాయకురాలు గుండెబోయిన నాగమణి దీపాలు వెలిగించి కోరుకున్నారు. దీపావలి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి సీతంపేట గ్రామంలోని సొంతనివాసం ఆవరణంలో భారత్ జూడోయాత్ర అక్షరరూపంలో ప్రమీదలు వెలిగించి అభిమానాన్ని చాటుకున్నారు. దీంతో ఇల్లందు నియోజక వర్గం పరిధిలో దీపాలు వెలిగించి జూడోయాత్ర విజయాన్ని కాక్షించిన విషయం అందరిని ముగ్దులను చేసింది. రాహుల్‌గాంధి జూడోయాత్ర దేశ్యాప్తంగా విజయవంతం చేసుకొని, ఈయాత్రతో ప్రజలు దేశం, రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ అఖండ విజయం సాధించడం ఖాయమని ఈసందర్భంగా ఆమే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమీదల వెలుగులో జూడోయాత్ర ప్రమీదలతో అక్షరాల వెలుగులు గ్రామంలో అందరిని ఆకర్షితులను చేసింది.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది



మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదన్నర సంవత్సరాల కాలంలో దేశాన్ని దోచి కార్పోరేట్ సంస్థలకు పెడుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు ఈదులపూసపల్లిలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో చిన్నచిన్న దేశాలు ఆర్థికాభివృద్ధిలో ముందున్నాయని మన దేశం వెనుకబడటానికి కారణం బిజెపి మోడీ ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలే కారణమన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాబోయే రోజుల్లో ఇలాంటి పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌని వెంకన్న, దుగ్గి లక్ష్మినారాయణ, పల్లా ప్రభాకర్ రెడ్డి, బోయిని లక్ష్మణ్, సందీప్, అశోక్, అజయ్, సర్వేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉపేందర్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో అనంతారం ప్రాంతానికి చెందిన బూర్ల ఉపేందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ వ్యవస్థాపకులు మేకల సమ్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు సుతారి రమేష్‌లు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానన్నారు.

## అందరి సహకారంతో అభివృద్ధికి చేస్తాం



మహబూబాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ప్రజల సహకారంతో మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 36 వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని కంకబోడు ప్రాంతంలో వీధి బోర్డులను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు బి. అజయ్, వార్డు కౌన్సిలర్ బి. నీరజా రెడ్డి ధర్మన్నలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాస్యం రామ్మూర్తి, భూపతి విజయలక్ష్మి, దేగల సత్యనారాయణ, నీలం శ్రీనివాస్, పెరుగు కుమార్, రఘు, భూపతి మహేందర్, శ్రీనివాస్, వెంకటరమణ, మల్లయ్య, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



పెద్దవంగర,అక్టోబర్ 25,ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.మండలంలోని చిన్నవంగర,బావోజీతండా గ్రామాలకు చెందిన బోమ్మెర సులోచనకు రూ.22 వేల ఒకవంద,బావోజీతండాకు చెందిన భూక్య పద్మకు రూ.51 వేల రుపాయల చెక్కును వారి వారి నివాసంలోకి వెళ్లి స్థానిక నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహాకారంతో మండలంలోని అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీత వేస్తున్నారని అన్నారు.పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినెటర్ సోమారెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షుడు విజయపాల్ రెడ్డి,నాయకులు జలగం శేఖర్,గంగాధర్,ఉపేందర్ రెడ్డి,గోపాల్ నాయక్,శ్రీనివాస్ నాయక్,హర్యనాయక్,శంకర్ నాయక్,వెంకన్న నాయక్, సమ్మయ్య, దేవేందర్, కిష్టు,కిషన్,భీముడు,కోట్ల పాల్గోన్నారు.

# నేరాల నియంత్రణకు నిఘానేత్రాలు కీలకం : ఎస్సై పత్తిపాక జితేందర్



నెల్లికుదురు,అక్టోబర్ 25,ప్రభాతవార్త

నేరాల నియంత్రించడంలో నిఘానేత్రాల(సిసి కెమరాల) పాత్ర కీలకమైందని స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ అన్నారు.మ ంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్లో మండల కేంద్రంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న స్థానిక ప్రముఖ వ్యాపారులు,షాపుల నిర్వహాకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.....నేరాల నియంత్రణకు సిసి కెమరాలు గ్రామంలోని ముఖ్య కూడల్లలో ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు.సిసి కెమరాలను అమర్చడం వలన నేరాల నియంత్రించడం తోపాటు నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొవచ్చునని,తద్వార నేరాలకు పాల్పడేవారు తగ్గిపోయ్యి,మండలాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చునని, అందుకే కెమరాలు అమర్చడానికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగరపు కర్ణాకర్,ఏఎస్ఐ యాకయ్య,ప్రముఖ వా ్యపారవేత్త వేముల బాబ్జీ,వెన్నాకుల శ్రీనివాస్,వెన్నాకుల మహేష్,బచ్చు రమేష్,శంకర్,పొన్నం రాము,గుండ్ల రాము,వేముల శ్రీనివాస్,ప్రోహిత్ కళ్యాణ్,ఆకుతోట శ్రీనివాస్,వీరన్న యాదవ్,బరిగల రాజులతోపాటు పోలీసులు తదితరులు పాల్గోన్నారు.

# మోటారు రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



తొర్రూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా మోటారు రంగ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా స్థాయి నుండి, మండల స్థాయి ప్రభుత్వ కార్యాలయాల ముందు ఈ నెల 27న మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో, మోటార్ల యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్లా దేవేందర్ తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఐఎఫ్‌టియు సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుండి రోడ్డు సేఫ్టీ బిల్లును రద్దు చేయాలని మోటారు కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని ప్రభుత్వాలను కోరారు. అర్హులైన డ్రైవర్లకు వాహనాలను ఋణాల ద్వారా అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి, భరణి, నవీన్ రెడ్డి, సాంబయ్య, శివ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

తొర్రూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం కార్తీకమాసం ప్రారంభం ముందు వచ్చే దీపావళి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో వారి వారి నివాసాలతో పాటు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకొని భక్తులు ఉపవాసాలతో శివునికి పూజలు నిర్వహించారు. ముఖ్యంగా పట్టణంలో ఎక్కడ చూసిన ప్రజలతో సందడిగా నెలకొంది. అలాగే సాయంత్రం వేళలో చిన్నారులు, పెద్దలు రకరకాల టపాకాయలను ఇంటి ముందు పేలుస్తూ వెలుగును నింపే కాకరపుల్లలను కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. కరోనా సమయంలో రెండు సంవత్సరాలు దీపావళి వేడుకలను జరుపుకోకపోవడం వలన ఈ సంవత్సరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు.

## తొర్రూరు వార్త

# 31న మండల సర్వసభ్య సమావేశం

నర్సింహేలపేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త

ఈ నెల 31న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడి ్డ అధ్యతన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు.సమావేశానికి అన్ని వివిరాలతో సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు హజరుకావాలని సూచించారు.

# యాజమాన్య పద్ధతిలో అధిక దిగుబడులు

నర్సింహేలపేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త



నూతన యాజమాన్య పద్దతిలో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు.మంగళవారం మండలంలోని జయపురం,అక్కిరాల శివారు గ్రామాల్లో రైతులు పండిస్తున్న మిరి ్చ తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మిర్చి పంటల్లో తెల్లదోమ,పచ్చదోమ,తామర పురుగులు అధికంగా ఉన్నందున రైతులు మొదటగా రసం పీల్చే పురుగులను ఆకర్షించే బుట్టలు తెల్లరంగు,నీలిరంగు,పసుపురంగు అర్దాలు ఒక ఎకరాకి 14నుంచి 16 అమర్చుకోవాలని,దీని వలన 50శాతం రసంపీల్చే పురుగులను అరికట్టవచ్చునన్నారు. రైతులు లింగారెడ్డి,ఉప్పల్‌రెడ్డి,వెంకన్న పాల్గొన్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ

నర్సింహేలపేట,అక్టోబర్ 25,ప్రభాతవార్త



కల్తి వస్తువులను వినియెగదారుల చట్టాలపై స్థానిక పాఠశాల ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్,మంగళంపెల్లి హుస్సైన్ మాట్లాడుతూ...ప్రతి ఒక్క వినియోగదారులు ఖచ్చితంగా వస్తువులను కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తీసుకోవాలని,కల్తివస్తువుల నివారణకై 30న భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా ఇల్లందులో రాష్ట్రస్థాయి అవగాహాణ సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలయ్య,మాచర్ల శ్రీనివాస్,మండల అధ్యక్షులు స్వామి,జనరల్ సెక్రెటరీ గణేష్,యాకయ్య,నరేష్,శ్రీనివాస్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం.. మరొకరికి ప్రాణదానం

**-ఎస్ఐ బి.మాధవ్**

జఫర్‌గడ్, అక్టోబరు 25, ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో పురస్కరించుకుని నేడు(బుధవారం) వర్ధన్నపేట పోలీస్ సబ్‌డివిజన్ ఆధ్వర్యంలో 10గంటలకు వర్ధన్నపేటలోని లక్ష్మీగార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందని ఎస్ఐ బి.మాధవ్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జఫర్‌గడ్ మండల యువకులు ముందుకు వచ్చి అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ఎదుటివారి ప్రాణాలను నిలుపాలని కోరారు. రక్తదానం చేసే వారికి జఫర్‌గడ్ పోలీస్‌స్టేషన్ నుంచి వాహన సదుపాయం కలదని, ఉదయం 9గంటలవరకే స్టేషన్‌కు రావాలని ఎస్ఐ కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే బడుగు బలహీణ వర్గాలకు మేలు

**ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క**



కొత్తగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త
ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రతి కార్యకర్త కోరుకోవాలని ఇందిరమ్మ రాజ్యంతోనే బడుగు బలహీణ వర్గాలకు, మహిళలకు, యువతకు రైతులకు విద్యార్థులకు, మేలు జరుగుతుందని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించిన సీతక్క ముందుగా గుంజేడు ముసలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను నేర్చుకున్న జ్ఞానం వృదా కాదని, నా జీవితం ప్రజా సేవకే అంకితం అని అన్నారు. ప్రభుత్వం పరంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రతి కార్యకర్త మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా తెలంగాణలో ప్రవేశించిన రాహుల్‌గాంధీ ఛలో భారత్ యాత్రకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరి చల్లా నారాయణరెడ్డి, ఎంపిపి బానోతు విజయ రూప్‌సింగ్, జడ్పిటిసి పులుసం పుష్పలత, వైస్ ఎంపిపి కాడబోయిన జంపయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి. సయ్యద్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మండల అధికారి అధికార ప్రతినిధి బానోతు రూప్‌సింగ్, సర్పంచ్‌లు మల్లెల రణదీర్, వజ్జ వెంకటలక్ష్మి, ఇరుప రాజేశ్వర్, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి వేడుకలు

గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త
మండలంలో ఈనెల 24 నుండి దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. వాస్తవానికి మంగళవారమే అమావాస్య తిథి ఉన్నప్పటికీ ఆరోజు సాయంత్రం సూర్యగ్రహణం కారణంగా సోమవారమే చాలావరకు పండుగను జరుపుకున్నారు. సాంప్రదాయ రీతిలో సోమవారం ఉదయమే తలంటి సా న్నాలు పోసుకొని మంగళహారతుల వేడుక నిర్వహించారు. రాత్రి వేళ ప్రతి ఇంటి ముంగిట్లో దీపాల దొంతరలు కనువిందు చేసాయి. కొంతమంది తమ ఇళ్ల ముందు ముగ్గులు వేసి వాటిల్లో మట్టితో చేసిన దివ్వెలను వెలిగించగా కొంతమంది క్రొవ్వొత్తులను వెలిగించి దీపావళి జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాల వద్ద



పట్టణవాసులు దీపావళి మందులు కొనుగోలు చేసారు. ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగానే పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో అక్కడి గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరకాసురుడి భారీ కటౌట్‌ను బాణాసంచాతో దగ్ధం చేసారు. ఈ వేడుక ఆ ప్రాంత వాసులను ఎంతగానో అలరించింది. ఇక మంగళవారం సాయంత్రం సూర్య గ్రహణం కారణంగా దాదాపుగా ఎవరు కూడా తమ ఇళ్ల ముందు దీపాలను వెలిగించలేదు. ఈనెల 25న కేదారేశ్వర వ్రతాలను నిర్వహించే క్రమంలో తిరిగి దీపాల దొంతరలు దర్శనమివ్వనున్నాయి.

# పేద ప్రజలు నివసిస్తున్న ఇండ్లను కూల్చడం అమానుషం

కొత్తగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం అతి సమీపంలో 263, 551 సర్వే నెంబర్‌లో గల అంబేద్కర్ కాలనీ పేరుతో 600 ఇండ్లను ప్రబుత్వం కూల్చివేయడం అమానుషమని ఎంఎస్‌పీ మహాజన సోషలిస్ట్ పార్టీ ఇంచార్జి మిడతపల్లి యాకయ్య అన్నారు. మంగళవారం కొత్తగూడ గ్రామపంచాయతీ ఆవరణంలో ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంఓల నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేద ప్రజలు నిర్మాణం చేసుకొని నాలుగు సంవత్సరాల నుండి నివసించడం జరుగుతుందని, 58 జీవో ప్రకారం ఎంఆర్వో డిపార్ట్‌మె ంట్ సర్వే నిర్వహించడం జరిగింది.



ఈది చూసి ఓర్వలేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పోతుభలంతో పోలీసు వారు మున్సిపల్ అధికారులు రెవిన్యూ అధికారులు ఇల్లను మొత్తం కూల్చివేయడం జరిగింది. కూల్చివేసే క్రమంలో పేద ప్రజల యొక్క డబ్బులు, గ్యాస్‌సిలెండర్, మచినీళ్ల బావులను కూల్చడం జరిగింది. స్త్రీలని చూడకుండా ఇబ్బంది గురి చేశారని వెంటనే ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలను ఆదుకోకపోతే మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మాజీ మండల అధ్యక్షుడు కేదాస్ ప్రసాద్, వీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు మైసు సమ్మయ్య, యాకయ్య, చిరంజీవి, ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కొత్తగూడెం, అక్టోబర్ 25 - ప్రభాతవార్త:
అనునిత్యం పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి అప్రమత్తంగా ఉండాలని జిల్లా షీటీం పోలీస్ అధికారి రమాదేవి అన్నారు. రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో మంగళశారం జరిగిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు అధికం అవుతున్నందున ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, మన చుట్టూ ఉన్న వారిని కూడా అప్రమత్తం చేయాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీని ఎవరితోను పంచుకోరాదని అన్నారు. చదువుకునే అమ్మాయిలు అబ్బాయిలతో చాటింగ్ చేయడం ఫేస్‌బుక్‌లో మీ వ్యక్తిగత సమాచారాన్ని పొందుపర్చడం ముఖ్యంగా ఫోటోలు పెట్టడం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. అమ్మాయిలు ఏమైనా ఇబ్బం దులు ఎదుర్కొంటే వెంటనే షీటీం నంబర్ 790114 5721 నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టే బుల్ నాగయ్య, హెచ్ఎం పర్వీన్ సుల్తానా, నీలా, లక్ష్మి, ప్రసన్న, అబ్దుల్ బాసిత్, అబ్దుల్ జబ్బార్‌లు పాల్గొన్నారు.




# విద్యుద్ఘాతంతో రైతుకు తీవ్రగాయాలు

గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మండలంలోని గాజులగట్టు శివారు వస్రాం తండా వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో అదే తండాకు చెందిన గిరిజన రైతు తీవ్రగాయాలపాలైన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వస్రాంతండాకు చెందిన తేజావత్ చక్రు తన పంటచేనుకు నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర తీగలు సరి చేస్తున్న క్రమంలో విదు ్యద్ఘాతానికి గురయ్యాడు. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన చక్రును తొలుత గూడూరు సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతని పరిస్థితి విశమంగా ఉండడంతో అక్కడి వైదు ్యల సలహాతో హన్మకొండలోని ఓ కార్పోరేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నట్లు తెలిసింది.

# అడవి ముళ్ల పంది డీకొని

# ఇద్దరు నోడల్ అధికారులకు గాయాలు

కొత్తగూడ, అక్టోబర్ 25, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలో కలెక్టర్ మీటింగ్ వెళ్లి కొత్తగూడకు వస్తుండగా గుంజేడు దేవస్థానం సమీపాన గంగారం విద్యాలయ మండల నోడల్ అధికారి మెడ నర్సింహారావు, కొత్తగూడ మండల నోడల్‌అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణలు బైక్‌పై వస్తుండగా ముళ్ల పంది ఒక్కసారి అడ్డ రావడంతో మోకాళ్లకు, చేతులకు గాయాలయ్యాయని ముళ్లపంది ముల్లులు వారి ఒంటికి గుచ్చుకున్నాయని తెలిపారు.

# నడికూడలో విషాదం

**ఎడ్లబండి ప్రమాదంలో కొడుకు మృతి తండ్రికి తీవ్ర గాయాలు**

**రోదనలో కుటుంబ సభ్యులు**

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. ఎడ్ల బండి ప్రమాదంలో గ్రామానికి చెందిన ఒజ్జెల మల్లేష్‌కు తీవ్ర గాయాలు కాగా ఆయన కుమారుడు సాయి వయస్సు 11 మృతి చెందాడు. దీంతో వారి కుటుంబంలో విషాదచాయలు నెలకొన్నాయి. వివరాల ప్రకారం ఒజ్జెల మల్లేష్ ఆయన కుమారుడు సాయి సాయంత్రం సమయంలో ఎడ్ల బండి కుట్టకొని ఇంటి నుండి భూమి వద్దకు బయలుదేరుతుండగా ఎడ్లు బెదిరి ఒక్కసారిగా ముందుకు వెళ్ళాయి. బండి ముందు ఉన్న వీరిద్దరిపై నుండి ఎడ్ల బండి వెళ్ళింది. వీరిద్దరికి తీవ్ర ౧యాలు కాగా ఆసుపత్రికి తరలించారు. సాయి మరణించగా తీవ్ర గాయాలతో మల్లేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఒకరు మృతి చెంది మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు రొదనలో మునిగారు.

# కుంకుమేశ్వర ఆలయానికి కార్తీక శోభ

## నేటి నుంచి నవంబర్ 24 వరకు మాసోత్సవాలు





**పరకాల- ప్రభాతవార్త**

పరకాల పట్టణంలో ఉన్న ప్రఖ్యామత శైవ క్షేత్రమైన కుంకుమేశ్వ ఆలయంలో బుధవారం నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. సుమారు నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి. మొదటి రోజు అయిన బుధవారం ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, ఆకాశ దీపోత్సవంతో పూజలు ప్రారంభమై చివరి రోజున మహాగౌరి వ్రతం, సుహాసిని పూజ, అమ్మవారికి ఒడి బియ్యంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్తిక మాసంలో శివుడి దర్శించుకోవడంతో పాటు కార్తీక దీపాలు వెలిగించడం ఇక్కడ పెద్ద ఎత్తున చేయడం ఆనవాయితీగా వస్తుంది. కుంకుమేశ్వర ఆలయంలో నెల రోజుల పాటు ఆధా ్యతి ్మక శోభ ఏర్పాడ నున్నది. ఈ మేరకు ఆయలానికి వచ్చే భక్తుల కోసం దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, పూజారి కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ తెలిపారు. వందలాది మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న ఆలయ కమిటి ఈ మేరకు ఆలయంలో భక్తుల కోసం క్యూ లైన్లు, ఇకస్వామి వారి దర్శనఅనంతరం భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు, కార్తీక దీపాలను వెలిగించేందుకు ఆలయానికి ఎదురుగా శివలింగం వద్ద ఏర్పాట్లు లడ్డు ప్రసాదాలు, మంచినీళ్ల, పారిశుద్ధ్యం, పార్కింగ్, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు.

**వెలిగిన కార్తీక దీపం....**

మంగళవారం.. అమావాస్య రోజు కావడం అందులో కార్తీక మాసం ప్రారంభం కానుండడం తో కుంకుమేశ్వరుడిని దర్శించు కునేందుకు మంగళవారం పెద్ద ఎత్తున భక్తులు తరళివచ్చరు. గర్భాలంలో కొలువైన స్వామిని దర్శించుకున్న తర్వాత ద్వజస్థంబం, శివలింగాల వద్ద కార్తీక దీపాలను భక్తులు వెలిగించారు.

# గోవిందరాజస్వామి ఆలయాన్ని సందర్శించిన కలెక్టర్

## గోశాలపై దాడి వార్తా కథనానికి స్పందన

## ఆలయ భూముల పరిరక్షణకై చర్యలు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

గ్రేటర్ వరంగల్ జిల్లాలోని అతి ప్రాచీన చరిత్రకు నిలయమైన గోవిందాద్రి కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ గోవిందరాజ స్వామి వారిని వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపి కుటుంబ సమేతంగా దీపావళి పండుగను పురస్కరించుకొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కలెక్టర్, వారి కుటుంబ సభ్యులకు శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ వంశపారంపర్య ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, వరయోగుల లక్ష్మణ స్వామి, జగన్నాధం, అర్చకులు వేణు స్వామి, వేణుమాధవ్, కుర్మాచలం, గోవిందు స్వామి, వరయోగుల విద్యాసాగర్ స్వామి, వీరందరూ కలిసి పూర్ణకుంభం, వేద మంత్రాలతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో శ్రీ గోవిందరాజస్వామి గుట్టపైకి ఆహ్వానించి స్వయంభుగా వెలసి ఉన్న గోవిందరాజస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస స్వామి కలెక్టర్ కుటుంబ సభ్యులను శ్రీ గోవిందరాజస్వామి శేష వస్త్రాలతో సత్కరించి వేద మంత్రాలు, ఆశీర్వచనాలతో ఆశీస్సులు అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. గోపి గుట్టపై నుండి వరంగల్ నగరాన్ని క్షుణ్ణంగా వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా, భక్తి పారవశ్యంతో ఉందని, ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడం ద్వారా ఇతర ప్రాంతాల నుంచి వచ్చు భక్తులకు, ప్రజలకు గుట్టపైనుండి నగర అందాలను వీక్షించవచ్చునని, ముఖ్యంగా ఆలయ అభివృద్ధికి కూడా ఎంతగానో తోడ్పడుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శ్రీ గోవిందరాజస్వామి ఆలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, ఆలయ అర్చకులు కలెక్టర్‌కు దేవాలయ ప్రాముఖ్యతను, ఆలయ భూముల వివరాలను వివరిస్తూ దేవాలయ భూమి 5ఎకరాల 25 గుంటల భూమి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్యాక్రాంతమైనదని, మా అర్చకులకు సంబంధించిన 27 గుంటల భూమిని కూడా జగన్నాథం దామోదర్ కబ్జా చేయగా వారి కుమారుడు జగన్నాధం ప్రవీన్ (దిడ్డి) అర్చకులని కూడా చూడకుండా మాపై దౌర్జన్యం చేస్తూ మమ్ములను చంపే ప్రయత్నం చేస్తున్నాడని, అంతేకాకుండా ఇటీవల గోవిందరాజస్వామి వారి గోశాలపై కూడా దాడి ఛేశాడని అడ్డు వచ్చిన ఆలయ అర్చకులు లక్ష్మణ స్వామిపై దాడి చేసి హత్యా ప్రయత్నం కూడా చేశారని. ఈ సందర్భంగా కలెక్టర్‌కు తెలియజేస్తూ ఆలయ భూములను కాపాడాలని అలాగే వంశపారంపర్యంగా స్వామిని సేవిస్తూ దేవాలయాన్నే నమ్ముకున్న అర్చకులకు తగిన న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకోవడం జరిగింది. అర్చకులు చేసిన విజ్ఞప్తికి వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపి స్పందిస్తూ ఆలయ భూములపై త్వరలోనే విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ద్వారా త్వరలో ఆలయ అర్చకులకు పక్కా ఇండ్లను నిర్మిస్తున్నామని, ముఖ్యంగా ఇటీవల గోశాలపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అంతేకాకుండా అర్చకుల విజ్ఞప్తి మేరకు మరళ గోశాలను పునర్నిర్మిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, టీఆర్ఎస్ నాయకులు చింతాకుల సునీల్, ఉన్నతాధికారులు స్థానికులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సూర్యగ్రణం సందర్భంగా

# సోమేశ్వర ఆలయం మూసివేత

**జనగామ, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభు శ్రీచండీ సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి నిత్యపూజలు, మహాభిషేకం నిర్వహించారు. అనంతరం మంగళవారం పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా ఆలయ ముఖద్వార బంధనం(మూసివేత) నిర్వహిస్తున్న ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి వెంకటయ్య, అర్చకులు పంచాంగ కర్త మత్తగజం, నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ బోనగిరి అశోక్, ఆలయ సిబ్బంది దేశబోయిన ఆంజనేయులు, గూడూరు నిరంజన్, అంబటి రాములు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు చదువుపట్ల

# ఆసక్తిని పెంపొందించాలి

## ఎఫ్ఎల్ఎన్ కొరకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

ప్రాథమిక స్థాయి విద్యార్థులలో మౌళిక, భాష, గణిత అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తొలిమెట్టు ఫౌండేషనల్ లిటరసీ మరియు న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) అమలు కొరకు సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్ సంవతత్సరానికి సంబంధించిన ఎఫ్ ఎల్ ఎన్ పురోగతిపై మండల నోడల్ అధికారుల స్పందన తెలుసుకొని, తగు సూచనలు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో సబ్జెక్టుల వారి ఉపాధ్యాయులకు వర్క్‌షాప్స్ నిర్వహించాలని శిక్షణ వలన బోధనపై ఆసక్తి పెరుగుతుందని, తద్వారా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టు ప్రణాళిక ప్రకారం అమలు చేసుకోవాలన్నారు. ప్రతి మండలంలోని మోడల్, ఐడియల్ పాఠశాలలను ఎంపిక చేసి బోధన, అభ్యాసన మెరుగుపరుచుకునే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. విద్యార్థుల పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలపై కనీసం వారానికొకసారి గ్రామంలో క్షేత్ర ప్రదర్శనకు తీసుకెళ్లి పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించి పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా విద్యాశాఖాధికారి ఎండి అబ్దుల్ హై, మండల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రహణంతో రామప్ప గుడి మూసివేత



**వెంకటాపూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

సూర్య గ్రహణం కారణంగా రామప్ప గుడిని ఆలయ పూజారులు సోమవారం మూసివేశారు. సూర్య గ్రహణం కావడంతో ఆలయానికి ఎవరు రాకూడదని ఆలయం గర్భగుడిని తలుపులు వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్, సిబ్బంది పాల్గొన్నారు. కాగా బుధవారం ఉదయం సంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుందని పూజారులు పేర్కొన్నారు.

## ఇనుప స్థంభాలతో ప్రాణం పోతుంటే పట్టింపే లేదా..?

**ఎల్కతుర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోనే కాకుండా వివిధ గ్రామాలలో ఇనుప స్థంభాలు అక్కడక్కడ కనిపిస్తూ ఉన్నాయి. వర్షాకాలమే కాకుండా ఏ కాలం వచ్చిందంటే ప్రమాదాలకు గురయ్యే ఛాన్సెస్ ఎక్కువ ఉన్నప్పటికి కరెంటు సరఫరా మీదు నుంచి కింది స్టేజి వరకు సరఫరా అవుతూ గొర్రెలు మేకలు ఆవులు ఎద్దులు సాదుకునే పాడి గేదెలు మనుషులు ప్రమాదాలకు గురై ప్రమాదాలు సంభవిస్తూ మనము చూస్తూనే ఉన్నప్పటికీ కరెంటు డిపార్ట్‌మెంట్ వాళ్ళు పలుమార్లు తీసివేయాలని ప్రభుత్వం చెప్పినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. వెంటనే ఇనుప స్థంబాలను తీసివేసి వేరే స్థంబాలు వేయాలని ప్రజలు తెలియజేస్తున్నారు.